www.hamsakalam.com
సంచలన తెలుగు దినపత్రిక
PRGI: TGTEL/26/A3129
# హంస కలం వార్త
HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి
EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:31 WEDNESDAY ,JUNE 10,2026 PAGES:8 COST: 4 /-
ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 31 బుధవారం 10 జూన్ 2026 పేజీలు :8 వెల: 4/-





# ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారైన వస్త్రాలు..

**రీసైక్లింగ్ ద్వారా రూపొందించిన కండువా, చొక్కాను పరిశీలించిన ముఖ్యమంత్రి**

**హంస కలం వార్త జూన్ 09 :** పర్యావరణ పరిరక్షణకు దోహదపడే వినూత్న కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.వాడి పడేసిన ప్లాస్టిక్ నీళ్ల బాటిళ్లను రీసైక్లింగ్ చేసి తయారు చేసిన వస్త్రాలను ముఖ్యమంత్రి పరిశీలించి ప్రశంసించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మెడలో ధరించిన కండువాతో పాటు చేతిలో ప్రదర్శించిన చొక్కా కూడా ప్లాస్టిక్ వ్యర్థాలను శుద్ధి చేసి రూపొందించిన ప్రత్యేక వస్త్రాలతో మిగతా2లో



# మా అక్కలు పెట్టిన వాతలతోనే కొందరు ఫామ్‌హౌస్‌లో

**తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సే..**

**మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తాం..**

**ఆటోడ్రైవర్లను రెచ్చగొట్టారు..**

**ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలి..**

**హంస కలం వార్త జూన్ 09:** మహిళా శక్తి పథకం కింద 553 బస్సులు పంపిణీ చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బస్సులను సీఎం ప్రారంభించి ప్రసంగించారు. మహిళా సాధికారతకు తమ సర్కార్ మరో కీలక అడుగు వేసిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు 553 2లో

# అంగన్‌వాడీల జీతాలు చెల్లించాలంటూ డిమాండ్



**సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఫైర్..**

**హంస కలం వార్త జూన్ 09 :** అంగన్‌వాడీలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీతాలు చెల్లించడం లేదంటూ బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని రేవంత్ మభ్యపెడుతున్నారని ఆగ్రహించారు. అంగన్‌వాడీలకు ముందు జీతాలు చెల్లించి మహిళలపై ముఖ్యమంత్రికి ఉన్న గౌరవాన్ని నిరూపించుకోవాలన్నారు. రెండు నెలలుగా జీతాలు అందక 62 వేల మంది అంగన్‌వాడీలు కష్టాలు పడుతున్నారని మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు.'రెండు నెలలుగా జీతాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 62 వేల మంది అంగన్‌వాడీ సోదరీమణుల మిగతా2లో



# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8 లక్షల కోట్ల అప్పులపాలు చేశారు

**తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**మేము 18 గంటలు కష్టపడుతుంటే.. హరీష్ రావు అబద్ధాలు చెబుతున్నారు**

**రాష్ట్ర కేబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తోందన్న భట్టి**

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దివాలా తీయించిందని మండిపాటు**

**తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 76 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి**

**హంస కలం వార్త జూన్ 09 :** జనగామ జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన, నిర్మాణం పూర్తి చేసుకున్న 33/11 కేవీ సబ్ స్టేషన్లు, 132/33 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామంలో తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మరియు తెలంగాణ విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క శంకస్థాపన మరియు ప్రారంభోస్తవ కార్యక్రమం. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, తెలంగాణ మిగతా2లో



# విదేశీ పనిమనుషులపై తెలంగాణ పోలీసుల నిఘా

# పేదల సంక్షేమం, అభివృద్దే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**అశ్వారావుపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

**హంస కలం వార్త జూన్ 09:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార – పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారా వుపేట ఎమ్మెల్యే జారే ఆదినారా యణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి అశ్వారా వుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ మిగతా2లో




**కిషన్‌రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు..**



# మంత్రి ఉత్తమ్ ధ్వజం

**హంస కలం వార్త జూన్ 09 :** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై .. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నా రని ధ్వజమెత్తారు. దేశంలో ఏ బీజేపీ పాలిత రాష్ట్రంలోనూ కూడా.. తెలంగాణలో సేకరించినంతా ధాన్యం సేకరించలేదని తెలిపారు. అలాంటి బీజేపీ ఇక్కడ యాత్రలు చేస్తోందని విమర్శించారు. ప్రతిపక్షాలు చెప్పేవి అన్ని అబద్దాలేనని చెప్పారు. ధాన్యం విషయంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని పదిసార్లు కలిశామని–2లో

# రేవంత్ రెడ్డికి ప్రాజెక్టులు ఏటీఎంలుగా మారాయి




**ధాన్యం కొనుగోలు వ్యవహారంలో ప్రభుత్వంపై రాంచందర్ రావు విమర్శలు**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని వ్యాఖ్య**

తెలంగాణలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై వివరాలు2లో

# హైదరాబాద్ లో భారీ వర్షం

**పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్**



2

# రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు



2

**-మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-ఏదులాపురం మునిసిపల్ పరిధిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ కరుణగిరి నూతన శాఖ ప్రారంభం..**

**హంస కలం వార్త జూన్ 09:** రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు అందనున్నాయని

# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8 లక్షల కోట్ల అప్పులపాలు చేశారు

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి, తెలంగాణ హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రు పాషా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, దొంతి మాధవ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి, కుడా ఛైర్మన్, డిసిసి అధ్యక్షులు, హనుమకొండ జిల్లా ఇనుగాల వెంకట్రాం రెడ్డి, డిసిసి అధ్యక్షురాలు, జనగామ జిల్లా లకావత్ ధన్వంతి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా కలెక్టర్, హనుమకొండ చాహత్ బాచ్ పాయ్, సియండి ట్రాన్స్‌కో డి. కృష్ణ భాస్కర్, సియండి టీజీఎన్‌పిడిసిఎల్, వరంగల్ కర్నాటి వరుణ్ రెడ్డి, కమీషనర్ ఆఫ్ పోలీసు, వరంగల్ సన్ ప్రీత్ సింగ్, డిసిపి జనగామ బి.రాజ మహేంద్ర నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ, జనగామ, ఛైర్మన్ మారుజోడు రాంబాబు, ఘనపూర్ (స్టేషన్) మునిసిపల్ ఛైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఘన్పూర్ (స్టేషన్), ఛైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట దేవస్థానం, ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, పల్లగుట్ట గ్రామం, సర్పంచి, ఎనగందుల నర్సింహా రెడ్డి, సాగరం సర్పంచి, మమత చేతన్, కొండాపూర్ సర్పంచి, గుగులోత్ దేవేందర్, కుర్చపల్లి సర్పంచి, బైకాని రాజు, నష్కల్ సర్పంచి రాజుతో కలిసి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. అనంతరం తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో రూ.60.62 కోట్ల వ్యయంతో చేపట్టిన నూతన విద్యుత్ సబ్ స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలి ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం (60,838) మంది వినియోగదారులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా 132/33 కేవీ పీచర సబ్ స్టేషన్ -- రూ. 43.92 కోట్లు, వేలేరు మండలంలోని పీచరలో 2ఞ10/16 ఎంవీఏ సామర్థ్యంతో నిర్మించిన 132/33 కేవీ సబ్ స్టేషన్‌ను, 33/11 కేవీ కొండాపూర్ సబ్ స్టేషన్ -- రూ.2.50 కోట్లు, 33/11 కేవీ సాగరం సబ్ స్టేషన్ -- రూ.2.29 కోట్లు, 33/11 కేవీ కుర్చపల్లి సబ్ స్టేషన్ -- రూ.2.25 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఉపముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే చిల్పూర్ మండల పరిధిలో రూ. 9.66 కోట్ల వ్యయంతో మూడు నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణానికి, పల్లగుట్ట 33/11 కేవీ సబ్ స్టేషన్ -- రూ. 3.25 కోట్లు, లింగంపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్ -- రూ. 2.81 కోట్లు, నష్కల్ 33/11 కేవీ సబ్ స్టేషన్ -- రూ. 3.60 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనుల శిలాఫలకాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. తదనంతరం ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు కేటాయించిన రైతు సేవా కేంద్రం స్టాల్‌ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం సభా వేదికపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఈ ప్రాంతం ఒకప్పుడు వలసలకు నిలయంగా ఉండేదని పేర్కొన్నారు. ఆ పరిస్థితులను మార్చేందుకు ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఏ ప్రాంతంలో నీరు ప్రవహించాలన్నా విద్యుత్ అవసరమేనని స్పష్టం చేశారు. అందుకే విద్యుత్ వ్యవస్థను నిరంతరం ఆధునీకరిస్తూ, అవసరాలకు అనుగుణంగా నవీకరణ చేస్తూ అనేక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శంకుస్థాపనలు చేస్తోందని వివరించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజల క్షేమం కోసం ప్రభుత్వ పరంగా అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అదే విధంగా దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని, ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు, బీఆర్ఎస్, బీజేపీలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8 లక్షల కోట్ల అప్పులపాలు చేశారు. డిస్కంలను ముంచేసి, ఇప్పుడు కల్లాల్లోకి వస్తామనడం సిగ్గుచేటు. రాష్ట్రం కొంటున్న ధాన్యాన్ని కేంద్రం ఎఫ్‌సీఐ ద్వారా ఎందుకు కొనడం లేదు? హరీష్ రావు రోజుకో అబద్ధాన్ని సృష్టిస్తూ వార్తల్లో ఉండాలని చూస్తున్నారు. నిరంతరం ప్రజల కోసమే పనిచేసే ప్రభుత్వం 'ఇందిరమ్మ రాజ్యం'. త్వరలోనే కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల ఉచిత బీమా రాష్ట్రంలో ఒకే విడతలో రూ. 22 వేల కోట్ల రైతు రుణమాఫీ.రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి రూ. 60 కోట్లతో విద్యుత్ పనులు. బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై రైతులను, ప్రజలను వంచిస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం పల్లగుట్ట గ్రామంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం చేస్తోన్న రికార్డు స్థాయి ధాన్యపు కొనుగోళ్లు, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని నిప్పులు చెరిగారు.



**రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి.. రాష్ట్రాన్ని దోపిడీ చేశారు!**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్ర సంపదను, వనరులను విచ్చలవిడిగా దోపిడీ చేసిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. "ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ. 8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచేసి వెళ్లారు. ఆ పాపానికి ఇప్పుడు మా కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా రూ. 76 వేల కోట్ల రూపాయలను అసలు, వడ్డీల రూపంలో బ్యాంకులకు కట్టాల్సి వస్తోంది. ఆ అప్పులే లేకపోయి ఉంటే ఈ రూ. 76 వేల కోట్లను ప్రజల సంక్షేమానికి అందించి రాష్ట్ర దశ, దిశ మార్చేవాళ్లం" అని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల సొమ్మంతా గత పాలకుల ఇళ్లకే పోయిందని, అందుకే పదేళ్లలో పేదలకు సన్నబియ్యం గానీ, ఇందిరమ్మ ఇళ్లు గానీ ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు.

**డిస్కంలను ముంచేసింది మీరు కాదా?: బీఆర్ఎస్‌కు సూటి ప్రశ్న**

పదేళ్ల పాటు ఉచిత కరెంట్ ఇస్తున్నామని బీఆర్ఎస్ నేతలు గప్పాలు కొట్టుకున్నారే తప్ప, డిస్కంలకు సకాలంలో బిల్లులు చెల్లించకుండా వాటిని అప్పుల పాలు చేశారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. "మీరు చేసిన తప్పుల వల్ల డిస్కంలు ఆదాయం లేక, క్వాలిటీ పవర్ ఇవ్వలేక ఇబ్బంది పడ్డాయి. కానీ, మా ప్రభుత్వం వచ్చాక రైతులు కట్టాల్సిన రూ. 14 వేల కోట్లను, పేదల ఉచిత కరెంట్ (గృహజ్యోతి) బిల్లు రూ. 5 వేల కోట్లను.. మొత్తంగా రూ. 19 వేల కోట్లను ప్రతి నెల ఆర్థిక శాఖ ద్వారా నేరుగా డిస్కంలకు చెల్లిస్తూ క్వాలిటీ పవర్ ఇస్తున్నాం. దీనిపై కూడా అభాండాలు వేయడం బీఆర్ఎస్ దిగజారుడుతనానికి నిదర్శనం" అని స్పష్టం చేశారు.

**హరీష్ రావు రోజుకో అబద్ధాన్ని సృష్టిస్తున్నారు!**

"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మా క్యాబినెట్ రోజుకు 18 గంటలు ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తుంటే.. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీష్ రావు కేవలం వార్తల్లో ఉండటం కోసం రోజుకొక అబద్ధపు వార్తను సృష్టిస్తున్నారు. గాలి కబుర్లు పోగేసి ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలుతున్నారు. అధికారం పోయిందనే తట్టుకోలేక కట్టుకథలు అల్లుతున్నారు" అని హరీష్ రావుపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రైతులను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసిన బీజేపీ!**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కూడా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రైతులను కార్పొరేట్ శక్తుల దయాదాక్షిణ్యాల మీద వదిలేయాలని కేంద్రం చూస్తోందని ఆరోపించారు. "మద్దతు ధర ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. మరి రాష్ట్రాలు కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని ఎఫ్ సి ఐ ద్వారా ఎందుకు సేకరించడం లేదు? గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఎఫ్‌సీఐ ద్వారా కేంద్రమే కొనుగోలు చేసేది. ఇప్పుడెందుకు ఆ వ్యవస్థను నిర్వీర్యం చేశారు?" అని సూటిగా ప్రశ్నించారు. కేంద్రం కొన్నా, కొనకపోయినా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రమను గౌరవిస్తూ చివరి ధాన్యపు గింజ వరకూ కొంటుందని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా మద్దతు ధరతో మొక్కజొన్నలు కొంటున్నారా అని ప్రశ్నించిన ఆయన, కేవలం తెలంగాణలోనే మొక్కజొన్నను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసిందని గుర్తు చేశారు.

**'తగుదునమ్మా' అంటూ కల్లాల్లోకి వస్తారా?**

రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున ఇన్ని వేల కోట్లు ఖర్చు పెట్టి రబీ సీజన్‌లో రికార్డు స్థాయిలో 72.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుంటే.. 'తగుదునమ్మా' అంటూ బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కల్లాల్లోకి వస్తాం, రైతుల కన్నీళ్లు తుడుస్తాం అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. "ఇన్ని రోజులు మీరెక్కడికి పోయారు? వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేసిన చరిత్ర మా కాంగ్రెస్ ప్రభుత్వానిది" అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఒకే విడతలో రూ. 22 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత తమదేనని, విమర్శలు మాని దమ్ముంటే కేంద్రం చేత ధాన్యం కొనుగోలు చేయించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.

**పేదల గృహనిర్మాణానికి పెద్దపీట**

గత ప్రభుత్వం 'డబుల్ బెడ్‌రూమ్' పేరుతో పేదలను వంచించిందని భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, తొలి విడతగా రూ. 22,500 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ప్రతి నియోజకవర్గానికి అదనంగా మరో 2,000 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఇల్లే లేని నిరుపేద కుటుంబం ఉండకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు.

**మహిళా సాధికారతకు అండ**

మహిళా సంఘాలకు రెండున్నరేళ్లలోనే రూ. 67 వేల కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు ఇప్పించామని, ఐదేళ్లలో ఈ మొత్తాన్ని రూ. 1.25 లక్షల కోట్లకు పెంచుతామని భట్టి విక్రమార్క వెల్లడించారు. మహిళా సంఘాలే స్వయంగా బస్సులు కొనుగోలు చేస్తే, వాటిని ఆర్టీసీలో తిప్పి వారికి స్థిరమైన ఆదాయం కల్పించే వినూత్న కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేస్తున్నామని వివరించారు.

**స్థానిక సమస్యలపై సానుకూల స్పందన**

సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరిన పలు అభివృద్ధి పనులపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. రఘునాథపాలెంలో 232 కేవీ సబ్‌స్టేషన్ అప్‌గ్రేడేషన్‌పై తక్షణమే సాధ్యసాధ్యాల (ఖీఝుంఱబఎఱశ్రీఙ్ఎ ొఙుఎఎ) పరిశీలన జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామాల్లో ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న కరెంట్ లైన్ల మార్పిడి (ాఱఅవ ాష్ట్రఱఙ్ఱఅస్త్ర) పనుల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తానని సభాముఖంగా మాట ఇచ్చారు. గతంలో పక్కనబెట్టిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తోందని, ఈ నియోజకవర్గానికి కూడా సబ్‌ప్లాన్ నిధులు పెద్ద ఎత్తున వస్తాయని పేర్కొన్నారు. దేవదుల ప్రాజెక్ట్‌ను త్వరలోనే పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## మా అక్కలు పెట్టిన వాతలతోనే కొందరు ఫామ్‌హౌస్‌లో

-మొదటిపేజీ తరువాయి

మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు.

**తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సే..**

దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బీజేపీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళకు ఇచ్చారా? అని ప్రశ్నించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలోని తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని ప్రస్తావించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు.

**మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తాం..**

మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మహిళా సంఘాల్లో 67 లక్షల మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఆడబిడ్డలతో పెట్టుకుంటే అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. తమ అక్కలు పెట్టిన వాతలతోనే కొందరు ఫామ్‌హౌస్‌లో పండుకున్నారని విమర్శించారు. ఉచిత బస్సుతో స్కూళ్లలో ఆడపిల్లల డ్రాపౌట్స్ తగ్గాయని అన్నారు. ఉచిత బస్సు పథకం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కడుపు నిండా విషం పెట్టుకుని ఉచిత బస్సు పథకం ఆపాలని కొంతమంది చూశారని ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి రోడ్డుపైకి పంపారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహించారు. 27 వేల స్కూళ్ల నిర్వహణ బాధ్యత కూడా ఆడబిడ్డలకు అప్పగించామని తెలిపారు. మిడ్ డే మీల్ పథకం సరుకులు కూడా మహిళలే సరఫరా చేస్తున్నారని వెల్లడించారు. పెట్రోల్ బంకుల నిర్వహణ అప్పగించడంతో లక్షలు సంపాదిస్తున్నారని చెప్పుకొచ్చారు. 8 వేల స్త్రీ శక్తి భవనాలు ఒకేసారి పూర్తిచేస్తామని అన్నారు. కార్పొరేట్ ఆఫీస్‌ల కంటే మిన్నగా స్త్రీ శక్తి భవనాలు ఉంటాయని వివరించారు. హైటెక్ సిటీ దగ్గర మహిళలకు రూ.1000 కోట్ల భూమి కేటాయించామని ప్రస్తావించారు. 106 స్టాల్స్‌తో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో మాల్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలి..**

కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మారుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దళారులు, దోపిడీదారులకు తమ ప్రభుత్వంలో చోటులేదని స్పష్టం చేశారు. 2034 వరకు ప్రజాప్రభుత్వం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు అండగా ఉండే బాధ్యత తమదని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా మహిళా సంఘాలను ఆదుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రూ.60 వేల కోట్ల రుణాలతో ఆర్థికంగా నిలబెడుతున్నామని తెలిపారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలని మంచి చీరలు ఇస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన చీరలను ఎవరైనా కట్టుకున్నారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డల సంక్షేమానికి అన్నివేళలా కృషిచేస్తామని తెలిపారు. పంట మార్పిడి విషయంలో మహిళలు చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారైన వస్త్రాలు..సీఎం ప్రశంసలు

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మెడలో ధరించిన కండువాతో పాటు చేతిలో ప్రదర్శించిన చొక్కా కూడా ప్లాస్టిక్ వ్యర్థాలను శుద్ధి చేసి రూపొందించిన ప్రత్యేక వస్త్రాలతో తయారు చేసినవేనని అధికారులు వివరించారు.ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగకరమైన ఉత్పత్తులుగా మార్చడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా,సుస్థిర అభివృద్ధికి తోడ్పాటునం దిస్తున్నారని తెలిపారు.ప్లాస్టిక్ బాటిళ్లను సేకరించి,శుద్ధి చేసి,ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో ఫైబర్‌గా మార్చి వాటితో వస్త్రాలను తయారు చేస్తున్న విధానాన్ని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.ఈ కార్యక్రమం వ్యర్థాల నిర్వహణలో ఆదర్శప్రాయంగా నిలుస్తోందని సీఎం అభిప్రాయపడ్డారు.ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్‌ను ప్రోత్సహిస్తూ వినూత్న కార్యక్ర మాలను అమలు చేస్తున్న సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను ముఖ్యమంత్రి అభిన ందించారు.పర్యావరణ హిత కార్యక్రమాలను మరింత విస్తరించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. వ్యర్థాలను సంపదగా మార్చే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావర ణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## కిషన్‌రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు..

-మొదటిపేజీ తరువాయి

రైతులపై బీజేపీ వైఖరి స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వడ్లకు ఇతర రాష్ట్రాల్లో డిమాండ్ లేదని తెలిపారు. అందుకే కేంద్రం వడ్లు కొనడానికి సుముఖంగా లేదని చెప్పుకొచ్చారు. తాము పండించిన 75లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషికి మరోసారి లేఖ రాస్తామని తెలిపారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ప్రొక్యూర్‌మెంట్ వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంకా హార్వెస్ట్ అవుతుందని తెలిపారు. సివిల్ సప్లై ఆపిస్ నుంచి డైరెక్ట్‌గా ఆన్‌లైన్‌లో రైతులు, మహిళ సంఘాల అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి రూ. 170కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు. 18లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొన్నామని తెలిపారు.క్వింటాకు రూ.1000ల నష్టం రాష్ట్ర ప్రభుత్వం భరించిందని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా బాధ్యతగా ధాన్యం కొనుగోలు చేయలేదని చెప్పుకొచ్చారు. భవిషత్తులో పాడి ప్రొక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలనే అంశంపై.. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో హమాలీల సమస్య ఎక్కువగా ఉందని ప్రస్తావించారు. మోస్ట్ అడ్వాన్స్ మొదరనైజేషన్ సిస్టం తేవాలని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తెలంగాణలో ఇప్పుడు ఉన్న స్టోరేజ్ సరిపోట్లెదని అన్నారు. రేపు మేడిగడ్డలో మూడు బ్యారేజీల టెస్టింగ్ ప్రక్రియపై రివ్యూ చేస్తామన్నారు. మూడు బ్యారేజిల్లో నీళ్లు నింపొద్దని ఎన్డీఎస్‌ఏ అధికారులు చెప్పారని తెలిపారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకు పోతాయని ఎన్డీఎస్‌ఏ అధికారులు స్పష్టంగా చెప్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డికి ప్రాజెక్టులు ఏటీఎంలుగా మారాయి

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భువనగిరి మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ధాన్యం దిగుబడుల అంచనాలను రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్రానికి సరైన ఇండెంట్ పంపలేకపోయిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని, రాష్ట్రాలు కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రమే రీయింబర్స్‌మెంట్ అందిస్తుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్త సేకరణలో దాదాపు 50 శాతం తెలంగాణ నుంచే జరిగినప్పటికీ.. కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. రైతుల సమస్యలను పక్కనబెట్టి, వాస్తవాలను దాచిపెడుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఇదే క్రమంలో పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మూసి ప్రక్షళన ప్రాజెక్టులు సీఎం రేవంత్ రెడ్డికి 'ఏటీఎం'లుగా మారాయని రాంచందర్ రావు సంచలన ఆరోపణలు చేశారు.

# సంపాదకీయం


## సంక్షోభాల్లోనే పొదుపు గుర్తుకు వస్తుందా

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల దేశ ప్రజలు పొదుపు చర్యలను పాటించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వంలో పొదుపు చర్యలు మొదలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ సహా మరికొన్ని రాష్ట్రాలు ప్రధాని సూచనను శిరసావహిస్తూ ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించే పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టాయి. గత నెల హైదరాబాదులో జరిగిన సభలో ప్రజలందరూ పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలనీ, ప్రజా రవాణాను ఎక్కువగా వినియోగించుకోవాలనీ పిలుపునిస్తూనే, విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుకోవడానికి బంగారం కొనుగోళ్లను వాయిదా వేసుకోవాలని కూడా చెప్పారు. పొదుపు పాటించాలని ప్రజలకు పాలకులు పిలుపునివ్వడం మన దేశంలో ఇదే మొదటిసారి కాదు. దేశ ఆర్థిక పరిస్థితి ఎప్పుడు చిక్కుల్లో పడినా, ప్రపంచ పరిణామాల నేపథ్యంలో ఏ ఆర్థిక సంక్షోభం ముంచుకొచ్చినా అప్పటికప్పుడు పొదుపు చర్యల వైపు పరుగులు పెట్టడం మనకు అలవాటే! నిజానికి ప్రజలు, ప్రభుత్వాలు పొదుపు పాటించడం మంచిదే! అయితే పొదుపు అన్నది మన జీవితంలో ఓ అంతర్భాగం కావాలి. కానీ వ్యక్తిగతంగా, ప్రభుత్వపరంగా ఇబ్బందులు ఎదురైనప్పుడే పొదుపు గుర్తుకు రావడం, మిగతా సమయాల్లో దుబారా చేయడం భారతీయులకు అలవాటైపోయింది. దేశంలో కొనుగోళ్ల సంస్కృతి విపరీతంగా పెరిగిపోయిన తర్వాత-- ఎక్కువ మంది ప్రజలు అంతకుముందులా కొద్దిగా పాడైన వస్తువులను బాగు చేయించుకొని తిరిగి వాడటం లేదు. పాతవి పడేసి కొత్తవి కొంటున్నారు. ఉదాహరణకు గతంలో ప్రజలు తాము ధరించే చెప్పులు పాడైతే వాటిని కుట్టించుకొని మరికొంత కాలం వాడేవారు. కానీ ఇప్పుడు దాదాపు ఆ పరిస్థితి లేదు. నేటి కొనుగోళ్ల సంస్కృతిలో అన్ని రకాల ఉత్పత్తులు ఇబ్బడి ముబ్బడిగా మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. దానివల్ల, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయన్న మాట నిజమేగానీ, ప్రజల్లో పొదుపు పట్ల అవగాహన పూర్తిగా లోపించింది. ప్రభుత్వాలు సైతం ప్రజలను పొదుపు పట్ల చైతన్యవంతం చేయడం లేదు. ఆర్థిక మాంద్యం లేదా ఆర్థిక సంక్షోభం తలెత్తినప్పుడు మాత్రమే పొదుపు మంత్రం జపించడం, మిగతా సమయంలో దానిపై దృష్టి పెట్టకపోవడం ఏ ఆర్థిక వ్యవస్థకూ మేలు చేయదు. నిజానికి నేడు ప్రపంచంలో భారత్ సహా మెజార్టీ దేశాలు బడ్జెట్ లోటుతోనే నడుస్తున్నాయి. ప్రభుత్వ రాబడి కంటే ఖర్చులు పెరిగిపోయినప్పుడు బడ్జెట్ లోటు ఏర్పడుతుంది. దాన్ని భర్తీ చేయడానికి పన్నులు పెంచడం, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుకోవడం, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో కోత పెట్టడం అనివార్యం. అయితే అధికారంలో ఉండేవారు నిరంతరం రాబోయే ఎన్నికలలో ఎలా గెలవాలన్న అంశం మీదే దృష్టి పెడతారు. కాబట్టి ఇలాంటి చర్యలతో ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందన్న భయంతో ఆ నిర్ణయాలను వాయిదా వేస్తుంటారు. అందుకే ప్రస్తుతం లోటు బడ్జెట్‌ను కొనసాగిస్తూనే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం ప్రతి ఏటా అప్పుల మీద అప్పులు చేస్తున్నారు. ఇది ఒక రకంగా ఆర్థిక సంక్షోభమే. కానీ, ఈ నిజాన్ని ఏ ప్రభుత్వమూ బహిరంగంగా చెప్పదు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వాలకు అప్పులు ఇచ్చే ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు తదితర అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు అప్పు ఇవ్వడానికి కొన్ని ఆంక్షలు విధిస్తున్నాయి. 1998 నుంచి దాదాపు నాలుగేళ్ల పాటు అతిపెద్ద ఆర్థిక సంక్షోభం ఎదుర్కొన్న అర్జెంటీనాను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ఐఎంఎఫ్ ఆ దేశానికి అనేక షరతులు విధించింది. అందులో ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో కోత, పెన్షన్‌దారులకు పెన్షన్‌లో కోత మొదలుకొని పలు సంక్షేమ కార్యక్రమాలకు కత్తెర వేయాలన్న నిబంధనలు ఉన్నాయి. అర్జెంటీనాతోపాటు ఐర్లాండ్, పోర్చుగల్, తుర్కియే తదితర దేశాలు ఆర్థిక సంక్షోభం ఎదుర్కొన్నప్పుడు సైతం ప్రపంచ స్థాయి ఆర్థిక సంస్థలు ఆ దేశాల ఆర్థిక విధానాలను ప్రభావితం చేశాయి. 1991లో భారతదేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడు ప్రధాని పీవీ నరసింహారావు దేశంలో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. ఎగుమతులను ప్రోత్సహించడానికి రూపాయి విలువను తగ్గించారు. లైసెన్స్ రాజ్‌ను రద్దు చేశారు. పరిశ్రమలు, వ్యాపారాలలో ప్రభుత్వ జోక్యం తగ్గినప్పుడు అవి ఉత్తమంగా పనిచేస్తాయన్న లైసెజ్--ఫెయిర్ (ఖుఱంంవఓ-- ఋఱతీవ) మార్గాన్ని అనుసరించారు. ఫలితంగానే రెండేళ్ల వ్యవధిలో భారత ఆర్థిక వ్యవస్థ చాలా వరకు కోలుకుంది. ఉదార ఆర్థిక విధానాలు అమలుచేయడం వలన దేశంలో సంపద పెరిగింది. అదే సమయంలో కొనుగోళ్ల సంస్కృతి విస్తరించింది. మూలధనాన్ని కూడబెట్టడం కంటే విలాస వస్తువులు వాడటం పట్ల ప్రజల్లో మోజు పెరిగిపోయింది. హోదాను ప్రదర్శించుకొనేందుకు మధ్యతరగతి ప్రజలు సైతం విలాస వస్తువులను కొనుగోలు చేయటం ఎక్కువైంది. ఫలితంగా దేశంలో సంపన్నులు మొదలుకొని మధ్యతరగతి ప్రజానీకం వరకు బంగారు ఆభరణాల్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వం అత్యధికంగా విదేశీ మారక ద్రవ్యాన్ని వెచ్చించి బంగారాన్ని దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే సమాజంలో నిరాడంబరత, పొదుపు అనే వాటికి స్థానం లేకుండా పోయింది. ప్రజలు పొదుపు పాటించడం వల్ల ముడి చమురు, బంగారం కొనుగోళ్లకు వినియోగించే విదేశీ మారకద్రవ్యం పరిమాణం తగ్గుతుంది. దానివల్ల అనేక రంగాల్లో డిమాండ్ తగ్గుతుంది. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడం నిలిచిపోతుంది. అలాగే వస్తు వినిమయం పడిపోతుంది. ఫలితంగా దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు క్షీణిస్తాయి. పొదుపు వల్ల ఫిస్కల్ కన్సాలిడేషన్ (ద్రవ్య లోటు నియంత్రణ) జరగదు. దేశంలోని వాస్తవ ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా నిర్ణయాలు జరిగినప్పుడే ఆశించిన ఫలితాలు అందుతాయి. ఈ నిజాన్ని ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త పాల్ క్రూగ్ మెన్ పలు సందర్భాల్లో నొక్కి చెప్పారు. ఐఎంఎఫ్ కూడా దీనిని చాలా వరకూ అంగీకరించింది. ప్రధాని పొదుపు పిలుపు తర్వాత కేంద్ర ప్రభుత్వానికి ఎంత డబ్బు ఆదా అయిందో ఇప్పటికిప్పుడు లెక్కలు బయటకు రావు. కానీ, ఆ పిలుపుతో పాటు పెట్రో ఉత్పత్తుల ధరల పెరుగుదల, బంగారంపై తాజాగా విధించిన అదనపు పన్నులు వగైరా చర్యల వల్ల పేద, మధ్యతరగతి వర్గాల వారి జీవనం దుర్భరం అవుతుంది. ఎనిమిది కీలక రంగాలలోని పరిశ్రమలలో సాలీనా 7శాతం అభివృద్ధి కనబడాల్సి ఉండగా అది కేవలం 1.7శాతానికి పరిమితమైందని తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దీనిని బట్టి దేశ ఆర్థిక వ్యవస్థ కోలుకోవడానికి పొదుపు ఒక్కటే తారక మంత్రం కాదని అనుభవంలో అందరికీ అర్థమవుతోంది.

# వరకట్నపు హత్యలు ఇంకెన్నాళ్లు?

ఐక్యరాజ్యసమితి మహిళా విభాగంలో నేను పనిచేసిన కాలంలో స్త్రీ హత్య (ఫెమిసైడ్--స్త్రీలను, బాలికలను కేవలం జెండర్ కారణంతో చంపడం. 1970వ దశకంలో ఈ పదం ప్రాచుర్యం పొందింది) భావనకు గుర్తింపు సాధించేందుకు విశేష కృషి జరిగింది. ఆ కృషి 1994లో బెలెండో పారా ఒప్పందం (మహిళలపై హింసను మానవ హక్కుల ఉల్లంఘనగా గుర్తించిన ప్రప్రథమ అంతర్జాతీయ ఒడంబడిక)లోను ప్రతిబింబించింది. భారత్‌లో ఏ నేరాన్ని అయినా నిజంగా ఫెమిసైడ్ అని చెప్పాలంటే అది వరకట్న మరణమే అవుతుంది. వరకట్న సంబంధిత ప్రతి విషాదమూ జాతి అంతరాత్మను అమితంగా కలచివేస్తుంది. ఈ విషాదాలు వార్తల్లోకి వచ్చినా రాకపోయినా ప్రతి రోజూ ఎక్కడో ఒకచోట సంభవిస్తూనే ఉన్నాయి. స్త్రీలను దేవీత్రయం--లక్ష్మి, సరస్వతి, పార్వతి--గా పూజించే భారతదేశం స్త్రీల గౌరవాన్ని ఒక వినిమయ సరుకుగా ఎందుకు పరిగణిస్తోంది? స్వాతంత్ర్య శతాబ్ది (2047) నాటికి వికసిత భారత్‌గా ప్రభవించాలని ఆరాటపడుతున్న భారత్ తన కుమార్తెల విలువను వాహనాలు, నగదు, బంగారం, గృహాలతో నిర్ణయించడం క్షమార్హం కాని అవివేకం కాదా? వరకట్నం ఒక ఆచారం కాదు, ఒక కానుక కాదు, వివాహ మహోత్సవాలలో ఆడంబరపూర్వకంగా ప్రదర్శితమయ్యే 'కుటుంబ ప్రతిష్ఠ' కాదు. అదొక విపణి. వివాహం తన ఆత్మను కోల్పోతున్న సంత అది. వివాహ సమయంలో తల్లిదండ్రులు తమ కుమార్తెకు స్వచ్ఛందంగా ఇచ్చే భూమి, ఆభరణాలు, గృహోపకరణాలు మొదలైన వాటిని స్త్రీ ధనంగా పరిగణించడం మన సమాజంలో పురాతన కాలం నుంచీ వస్తోన్న సంప్రదాయం. మెట్టింటిలో తమ బిడ్డ ఆర్థిక భద్రతకు, గౌరవానికి, స్వతంత్ర ప్రతిపత్తికిగాను కన్నవారు ఆ ఆస్తులను ఇస్తారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఆ సిరి సంపదలపై కుమార్తే ఏకైక హక్కుదారు. భర్త కుటుంబాన్ని సంపద్వంతం చేసేందుకు కాక, మహిళా సాధికారతకు ఆలంబన అయ్యే సంప్రదాయమే స్త్రీ ధనం. ఆధునిక వరకట్నం అనేది స్త్రీ ధనం భావన వికృత రూపం. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడానికి రూపొందించిన ఒక సాధికారిక యంత్రాంగం నుంచి.. మహిళలను సరుకులుగా మార్చే, తరచుగా గృహహింసను ప్రేరేపించే ఒక బలవంతపు లావాదేవీల డిమాండ్‌గా ఇది రూపాంతరం చెందింది. వరకట్నం సాంఘిక దురాచారం మాత్రమే కాదు, అది పచ్చని సంసారంలో హింసకు తావిచ్చే ఒక అనాగరిక వ్యవహారం. డిమాండ్‌తో ప్రారంభమై హక్కుగా అది పరిణమిస్తుంది. ఈ క్రమంలో భౌతిక హింస చోటుచేసుకుని ఆత్మహత్య, హత్యకు పురిగొల్పుతుంది. కులమతాలు, వర్గాలు, ప్రాంతాలకు అతీతంగా కుటుంబ వ్యవస్థ అంతటా ఈ దురాచారం ప్రబలంగా ఉన్నది. 2024లో భారతదేశంలో 5,737 వరకట్న మరణాలు నమోదయ్యాయి. ప్రతిరోజూ ఇంచుమించు 16 మంది మహిళలు మరణం పాలయ్యారు. కేవలం 35శాతం కేసులలో మాత్రమే విచారణ పూర్తయి నిందితులకు శిక్షలు పడ్డాయి. వరకట్నం ఒక పురుషుడి గౌరవానికి






భంగం కలిగించే వ్యవహారం. కట్నాన్ని డిమాండ్ చేసి తీసుకునే పురుషుడు తనకుతానుగా తన మార్కెట్ ధరను నిర్ణయిస్తున్నాడు. తన పురుషార్థాన్ని, పురుషత్వం -- జీవన సామర్థ్యాలు, వ్యక్తిత్వం-- విలువను తగ్గించుకుంటున్నాడు. విషాదమేమిటంటే వరకట్నం డిమాండ్లు అరుదుగా మాత్రమే బహిరంగంగా వ్యక్తమవుతాయి. సర్వసాధారణంగా అవి మర్యాదపూర్వకమైన సామాజిక భాషచాటున దాగి ఉంటాయి. నూతన వధూవరులు కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు సహాయపడడం, పెళ్లి ఖర్చులన్నీ వధువు కుటుంబం వారే భరించాలనడం మొదలైన కోరికలుగా అవి ఉండడం కద్దు. అమ్మాయికి ఇచ్చే ఆస్తుల గురించి తేలేదాకా వరుడి కుటుంబం ఆ సంబంధాన్ని ఒప్పుకుంటున్నదీ లేనిదీ చెప్పదు. యువతులు దీన్నొక ముందస్తు హెచ్చరికగా తీసుకోవాలి. విద్య, ఉద్యోగ హోదా కూడా చాలా ముఖ్యం. మానసిక సంసిద్ధత కూడా అంతకంటే ముఖ్యమైనది. వరకట్నం ఆశించే సంబంధం నుంచి వైదొలగడం అంటే నిశ్చితార్థం లేదా వివాహం రద్దు కావడం కాదు. అది ఆత్మరక్షణ. వధువుల వ్యక్తిగత సాధికారతకు అదొక కీలకమైన చర్య. వరకట్న విషాదాలను నివారించడంలో యువతుల తల్లిదండ్రులకు చాలా బాధ్యత ఉన్నది. తొలుత అసలు వరకట్నం ఇచ్చేందుకు అంగీకరించకూడదు. వివాహానంతరం వరకట్నాన్ని డిమాండ్ చేస్తే 'ఆ వివాహ బంధాన్ని ఎలాగైనా కాపాడాలి' అనీ, 'ఎట్టి పరిస్థితులలోను కూతురి కాపురాన్ని నిలబెట్టాలి' అని ఆలోచనలు చేయవలసిరావడం అనివార్యమవుతుంది. భర్తతో సర్దుకుపోవాలని, రాజీపడాలని లేదా కుటుంబ గౌరవాన్ని దృష్టిలో ఉంచుకోవాలని యువతులకు ప్రతి ఒక్కరూ సలహా ఇస్తుంటారు. హింసాత్మక వాతావరణం నెలకొన్న సంసారంలో గౌరవం లభిస్తుందా? కష్టాల్లో పడ్డ ఆడపడుచులకు తల్లిదండ్రుల గృహం ఒక రక్షణాశ్రయం కావాలేగానీ, ఒక న్యాయస్థానం కాకూడదు. వరకట్న వేధింపులలో అత్త, ఆడబిడ్డ, మహిళా బంధువుల పాత్ర సైతం క్రూరంగా ఉండడం కద్దు. ఒక మహిళ కష్టాలకు తోటి మహిళే కారణమవడం విచారకరం! మన సమాజంలో పితృస్వామ్య వ్యవస్థ సంప్రదాయాలు ఇంకా బలంగా వర్ధిల్లుతున్నాయంటే అందుకు కారణం పితృస్వామ్య అణచివేతలలో మహిళలు భాగస్వాములవడం కూడా అని చెప్పక తప్పదు. భారతదేశంలో వరకట్నాన్ని ఇవ్వడం, తీసుకోవడం నిషిద్ధం. 1961లోనే వరకట్న నిషేధ చట్టం అమలులోకి వచ్చింది. భారతీయ న్యాయసంహితలోని సెక్షన్ 80 వరకట్న మరణాలకు సంబంధించినది. అది నిందితులకు కఠిన శిక్షలు నిర్దేశించింది. క్రూరత్వం, వేధింపులు మొదలైన నేరాలపై విచారణ సెక్షన్ 85 కింద జరుగుతుంది. చట్టం పటిష్ఠంగా ఉన్నది. మరి అది సరైన రీతిలో అమలవుతున్నదా? చట్టాలను అమలుపరచనప్పుడు నేరాలను ఎలా నిరోధించగలుగుతాము? వరకట్న సంబంధిత కేసులలో చాలామంది నిందితులు నిర్దోషులుగా విడుదలవుతున్నంతమాత్రాన అవి తప్పుడు కేసులు కావు. విచారణలో జాప్యం, సామాజిక ఒత్తిడి, కోర్టు వెలుపల పరిష్కారాలు మొదలైన కారణాలతోనే చాలామంది నిర్దోషులుగా విడుదలవుతున్నారు. మరి వరకట్న నేరాలను అరికట్టడమెలా? వరకట్న ఆచారాన్ని నిరోధించడమే. యువతులకు సాధికారత కల్పించడం ద్వారా వరకట్నాన్ని వ్యతిరేకించేలా చేయాలి. సంబంధిత చట్ట నిబంధనలను కచ్చితంగా అమలుపరచాలి; సంరక్షణ చర్యలు ముఖ్యం. ఈ నేరాలు, ఘోరాలు జరిగినప్పుడు వెన్వెంటనే అధికార వ్యవస్థకు సమాచారమందించి, బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలి. బాధ్యతాయుతమైన పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలి. నమోదైన కేసులపై విచారణ సత్వరమే జరిగేలా చూడాలి. జరిగిన నేరానికి భర్త, అత్తమామలు, ఆడబిడ్డలు, ఇతర బంధువులను జవాబుదారీ చేయాలి. బాధితుల మానసిక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ చూపాలి. వరకట్న దురాచారాన్ని నిర్మూలించి తీరాలి. అది ధర్మ విరుద్ధమైనది, అనాగరికమైనది. మహిళ హుందాను ఉల్లంఘిస్తుంది. పురుషుడి గౌరవాన్ని తగ్గిస్తుంది. కుటుంబాన్ని అవినీతిపాలు చేస్తుంది. సమభాగస్వామ్యమైన వివాహవ్యవస్థను విషతుల్యం చేస్తుంది. బలవంతపు చర్యలను ఏ ఆచారమూ అంగీకరించదు. వరకట్నాన్ని తీసుకోవడం ఏ కుటుంబానికీ గౌరవనీయం కాదు. ఆర్థిక లావాదేవీతో ప్రారంభమయ్యే ఏ వివాహమూ పవిత్రమైనది కాజాలదు.

# ఇథనాల్ విప్లవం కాదు, విషం!

తెలంగాణ రాష్ట్ర పర్యావరణాన్ని ఇథనాల్ పెద్ద ఎత్తున కబళించబోతున్నది. రాష్ట్రంలో భారీగా క్యాన్సర్ రోగులను పెంచబోతున్నది. 2021లో కేంద్ర ప్రభుత్వం కొత్త ఇథనాల్ పాలసీని ప్రకటించిన తరువాత, ఇప్పటివరకూ రాష్ట్రంలో 30 ఇథనాల్ కంపెనీలు అనుమతులు పొందాయి. ఈ కంపెనీల వెనుక బడా రాజకీయ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన రెండు రాష్ట్రాల ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరులోనూ, కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లింగంపల్లిలోనూ ఇథనాల్ కంపెనీల నిర్మాణం పూర్తయి ఉత్పత్తిని ప్రారంభించాయి. చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వాయు కాలుష్యం నాలుగు మండలాల్లోని 50 గ్రామాలకు విస్తరించింది. ఆరు నెలల క్రితం ప్రారంభమైన లింగంపల్లి ఇథనాల్ కంపెనీ వాయు కాలుష్యం చుట్టూ మూడు గ్రామాలకు నిద్ర పట్టకుండా చేస్తోంది. నిజానికి ఈ ప్రాంతంలో ఆహార శుద్ధి పార్క్ ఏర్పాటు చేయడానికి ు+××జ సంస్థ పర్యావరణ అనుమతులను పొందింది. వీటి ప్రకారం అక్కడ కాలుష్య కారక ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేయడానికి వీలులేదు. కానీ రాష్ట్ర అధికార వ్యవస్థ ప్రైవేట్ కంపెనీలతో చేతులు కలపడంతో ఈ జోన్‌లోకి ఇథనాల్ కంపెనీ వచ్చి, ఉత్పత్తి కూడా ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం ఈ కంపెనీకి సబ్సిడీ బియ్యం సరఫరా చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ కింద రోజూ లక్షలాది లీటర్ల నీళ్లను సరఫరా చేస్తోంది. రాష్ట్రంలో ఇంకా కొన్ని ఇథనాల్ కంపెనీలు నిర్మాణ దశలో ఉన్నాయి. ప్రజల ఆందోళనల కారణంగా కొన్ని చోట్ల కంపెనీలయితే రాలేదు కానీ, ఆందోళనల సందర్భంలో స్థానిక ప్రజలపై పెట్టిన అక్రమ కేసులను మాత్రం రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తోంది. రైతులపై, సామాజిక కార్యకర్తలపై పెట్టిన ఈ అక్రమ కేసులను ఎత్తేయాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వానికి చెవికి ఎక్కడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ బ్లెండింగ్ (పెట్రోల్‌లో ఇథనాల్ కలపడం) విధానాన్ని దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక వరంగా ప్రచారం చేస్తోంది. ఇథనాల్ కలపడం వల్ల ప్రభుత్వానికి, చమురు కంపెనీలకు నిజంగానే బేసిక్ ఇంధన ఖర్చు తగ్గుతోందని అనుకుందాం. కానీ ఆ లాభాన్ని పెట్రోల్ ధరలు తగ్గించి సామాన్య వినియోగదారుడికి కేంద్ర ప్రభుత్వం బదిలీ చేయడం లేదు. ఇప్పటికీ పెట్రోల్ ధర లీటరుకు రూ.110 పైనే ఉంటోంది. ఒక లీటర్ పెట్రోల్‌తో పోలిస్తే ఒక లీటర్ ఇథనాల్ ఉష్ణ సామర్థ్యం (ఋుశ్రీశీతీఱటఱఛ ఋుశ్రీబవ) దాదాపు 33 శాతం తక్కువ. దీనివల్ల ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్న జు--20 పెట్రోల్ వాడటం వల్ల వాహనాల మైలేజ్ 6శాతం నుంచి 12శాతం వరకు పడిపోతోంది. అంటే, వినియోగదారుడు లీటరుకు పూర్తి డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ, మైలేజ్ తగ్గడం వల్ల పరోక్షంగా లీటరుకు రూ.6 నుంచి రూ.12 వరకు నష్టపోతున్నాడు. ఇది సామాన్యుడిపై పడుతున్న అదనపు ఆర్థిక భారం. దేశంలో ప్రస్తుతం ఇథనాల్ పరిశ్రమ పూర్తిగా ప్రభుత్వ 'పాలసీ రక్షణ', సబ్సిడీల శ్వాసపైనే నడుస్తోంది. ఇథనాల్ తయారీకి అవసరమైన ముడి సరుకు ఎఫ్‌సీఐ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం (ఐఖీూఱ) ద్వారా ఇథనాల్ డిస్టిలరీలకు క్వింటాలుకు రూ.2,320 (కిలో రూ.23.20) చొప్పున అత్యంత చౌకగా స్థిర ధరతో



కేటాయిస్తోంది. ఇందుకోసం ఏకంగా 72 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇథనాల్ కోటా కింద లాక్ చేశారు. అలాగే నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ద్వారా సేకరించిన మొక్కజొన్నను కూడా కంపెనీలకు సర్దుబాటు ధరలకే ఇస్తున్నారు. ఒకవేళ ప్రభుత్వం ఈ సబ్సిడీ బియ్యాన్ని ఆపేసి, ఓపెన్ మార్కెట్ రేటుకే ముడిసరుకు కొనాలని నిబంధన పెడితే ఈ ప్లాంట్లు వెంటనే మూతపడతాయి. ఇథనాల్ కంపెనీలకు ప్రభుత్వాలు బ్యాంకులోన్లపై 6శాతం వడ్డీ రాయితీని ఇస్తున్నాయి. పైగా ఈ రాయితీని ఆహార భద్రత చట్టం కింద కేటాయించిన నిధుల నుంచి ఇవ్వడం మరో అన్యాయం. ఇథనాల్ కోసం పంటలు సాగు చేయడానికి ఎక్కువ నీరు అవసరం. వరి, మొక్కజొన్న వైపు ఇథనాల్ కంపెనీలు మళ్లినప్పటికీ, బియ్యం సరఫరాకు అవసరమైన వరి సాగుకు కూడా కిలో బియ్యం ఉత్పత్తికి 5,000 లీటర్ల నీరు కావాలి.

# జేఎన్‌టీయూహెచ్‌లో 36 లక్షల సెక్యూరిటీ బిల్లులపై భారీ అనుమానాలు

- నెలకు ?10.79 లక్షల తేడాపై రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు
-179 మంది సిబ్బంది చూపించి.. విధుల్లో 96 మందేనా?
-11 ఏళ్లుగా కొనసాగుతున్న SKSS వ్యవహారంపై సమగ్ర విచారణకు డిమాండ్

( జూన్ - 9- హంస కలంవార్త )

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (JNTUH)లో గత 11 సంవత్సరాలుగా కొనసాగుతున్న శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ (ాఖూూ) వ్యవహారంపై తీవ్ర ఆర్థిక, పరిపాలనా, సిబ్బంది మరియు భద్రతా సంబంధిత అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పీహెచ్‌డీ స్కాలర్స్ చల్లా రామకృష్ణ రెడ్డి మరియు పితాని సందీప్ గౌడ్ జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. వినతిపత్రంలో ప్రధానంగా సెక్యూరిటీ సిబ్బంది సంఖ్య, జీతాల చెల్లింపులు, హాజరు రిజిస్టర్లు, మాస్టర్ రోల్, OT\T, PF, arrears, weekly off\T, మరియు సిబ్బంది సంక్షేమ అంశాలపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో అధికారికంగా సుమారు 179 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తున్నట్లు చూపిస్తున్నప్పటికీ, వాస్తవంగా రోజువారీ డ్యూటీల్లో సుమారు 96 మంది మాత్రమే పనిచేస్తున్నారనే అంశాన్ని తక్షణమే భౌతికంగా ధృవీకరించాలని కోరారు. A, B, C షిఫ్ట్‌ల వారీగా, హాస్టల్స్, ప్రధాన గేట్లు, పరీక్షల విభాగం, అకాడమిక్ బ్లాకులు, అడ్మిషన్ విభాగం, =డణ, ఖ+జ, క్వార్టర్స్ తదితరఆ ప్రాంతాల్లో సిబ్బంది డిప్లాయ్‌మెంట్‌ను పరిశీలిస్తే అధికారిక లెక్కలు మరియు వాస్తవ పరిస్థితుల మధ్య భారీ వ్యత్యాసం ఉందనే అనుమానాన్ని వినతిపత్రంలో ప్రస్తావించారు. 179 మంది అధికారిక సిబ్బంది -- 96 మంది వాస్తవ డ్యూటీ సిబ్బంది = 83 మంది తేడా వస్తోందని, ఒక్కొక్కరికి సుమారు ?13,000 జీతం లెక్కన నెలకు దాదాపు ?10,79,000 వరకు ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయా అనే కోణంలో పూర్తి స్థాయి ఆర్థిక ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి నెలా ?36 లక్షలకు పైగా బిల్లులు యూనివర్సిటీ నుండి విడుదల అవుతున్న నేపథ్యంలో, "JNTUH విడుదల చేసిన మొత్తం ? ఉద్యోగుల ఖాతాల్లో జమ అయిన జీతాలు ? PF/ESI/OT చెల్లింపులు ? వాస్తవంగా విధుల్లో ఉన్న సిబ్బంది" మధ్య పూర్తి పోలిక చేసి ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కోరారు. ఇంకా: 30--40 మంది సిబ్బందితో రెగ్యులర్ ాలు చేయిస్తున్నారనే ఆరోపణలు సిబ్బందికి weekly off\T, arrears, labour benefits అందడం లేదనే ఫిర్యాదులు Attendance registers, Master Roll, OT registers, salary records |ు]o\q Sundays, Holidays, second & fourth saturdays కాలంలో పూర్తి బిల్లుల పరిశీలన Suspended విద్యార్థులు ప్రతిరోజూ క్యాంపస్‌లో తిరుగుతున్నా సెక్యూరిటీ అడ్డుకోవడం లేదనే అంశం



మహిళా సెక్యూరిటీ సిబ్బంది ఫిర్యాదులు, సిబ్బందిపై ఒత్తిళ్లపై విచారణ ఈ మొత్తం వ్యవహారంపై 2015 నుండి ఇప్పటి వరకు పూర్తి స్థాయి ఆర్థిక, పరిపాలనా, సిబ్బంది ఆడిట్ నిర్వహించి, అవసరమైతే ప్రస్తుత ఎస్ కె ఎస్ ఎస్ సంస్థను తక్షణమే తొలగించి కొత్త ఏజెన్సీని నియమించాలని రిజిస్ట్రార్‌ను కోరారు. రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర రావు స్పందించి వెంటనే ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కి కాల్ చేసి సెక్యూరిటీ రిజిస్టర్ తెప్పించి వాస్తవాలను అడిగి తెలుసుకొని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో పి హెచ్ డి Scholar పితాని సందీప్ గౌడ్ మరియు బీటెక్ విద్యార్థులు.., సాయిరాం, మనీష్, రామ్ చరణ్, లగడ్ రామ్, తదితరులు పాల్గొన్నార

# ఐఐఐటీ జంక్షన్ డీఎల్‌ఎఫ్ కారిడార్ రహదారి అభివృద్ధి పనులను పరిశీలించిన సైబరాబాద్ సీపీ

( జూన్ - 9- హంస కలంవార్త )

గచ్చిబౌలి పరిధిలోని ఐఐఐటీ జంక్షన్ వద్ద కొనసాగుతున్న రహదారి అభివృద్ధి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ఈ రోజు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ నుండి డీఎల్‌ఎఫ్ జంక్షన్ వరకు చేపడుతున్న ఫ్లైఓవర్ మరియు రహదారి విస్తరణ పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. శేర్లింగంపల్లి ఏడీసీపీ హనుమంతరావు, సిఎంసి (CMC) అధికారులతో కలిసి నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన సీపీ, పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల కారణంగా ప్రజలకు కలిగే ఇబ్బందులను తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రత్యా మ్నాయ మార్గాల ఏర్పాటుపై అధి కారులతో చర్చించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ అధికారులు తో మాట్లాడుతూ, నిర్మాణ పనుల దృష్ట్యా రాబోయే మూడు నెలల పాటు ప్రత్యేక ట్రాఫిక్ అడ్వైజరీ అమలు చేసి, అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని కోరారు. రహదారి అభివృద్ధి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం గచ్చిబౌలి--డీఎల్‌ఎఫ్ మార్గంలో ట్రాఫిక్



రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ సురేష్, సిఎంసి అధికారులు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతగా పూర్తి చేయాలి

-అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి

హంస కలం వార్త జూన్ 09 :

ప్రజాపాలన -- ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మెట్ పెల్లి మున్సిపల్ పరిధిలో నిర్వహించిన వార్డు సభ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్ పాల్గొన్నారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. సమావేశంలో మెట్ పెల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రి , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లతో కలిసి పాల్గొన్న అదనపు కలెక్టర్, ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. వార్డు పరిధిలోని మౌలిక




వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర అంశాలపై ప్రజలతో చర్చించి, అందిన వినతులు మరియు ఫిర్యాదులను సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించడమే వార్డు సభల ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి హత్య కేసులో కొడుకు,కూతురుకు ఉరిశిక్ష

-భార్యకు జీవిత ఖైదు
-మేడ్చల్ జిల్లా కోర్టు సంచలన తీర్పు

హంస కలం వార్త జూన్ 09 :

ఏడేళ్ల క్రితం హైదరాబాద్ మౌలాలీలో జరిగిన దారుణ తండ్రి హత్య కేసులో మేడ్చల్--మల్కాజిగిరి ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది.కన్నతండ్రిని విషప్రయోగం చేసి హత్య చేసి,అనంతరం మృతదేహాన్ని ముక్కలు చేసి బకెట్లలో దాచిపెట్టిన కేసులో కొడుకు,కూతురుకు ఉరిశిక్ష విధించింది.హత్య కుట్రలో పాలుపంచుకున్న భార్యకు జీవిత ఖైదు ఖరారు చేసింది.ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి వి.బాల భాస్కర్ రావు మంగళవారం తీర్పు వెలువరిస్తూ నిందితులు కిషన్ సుతార్ అలియాస్ రాహుల్ (47),ప్రఫుల్ల అలియాస్ పప్పి (36)లకు మరణదండన విధించారు.హతుడి భార్య గంగాబాయి (65)కి వయస్సు,ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని జీవిత ఖైదు విధించారు.హత్య,కుట్ర, సాక్ష్యాల ధ్వంసం తదితర అభియోగాలు రుజువయ్యాయని కోర్టు పేర్కొంది.
పోలీసుల దర్యాప్తు ప్రకారం...మౌలాలి ఆర్టీసీ కాలనీలో నివసించే మారుతి సుతార్ (70) రైల్వే శాఖలో గూడ్స్ ట్రైన్ డ్రైవర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారు. ఆయనకు ప్రతి నెలా సుమారు రూ.30 వేల పెన్షన్ వచ్చేది.ఆ డబ్బుల విషయంలో కుటుంబ సభ్యులతో తరచూ వివాదాలు జరుగుతుండేవని,ఆర్థిక ప్రయోజనాల కోసమే ముగ్గురు కలిసి హత్యకు కుట్ర పన్నినట్లు విచారణలో తేలింది.




-విషప్రయోగం..ఆపై మృతదేహాన్ని ముక్కలు

2019 ఆగస్టు 16న నిందితులు 'ఉమ్మెత్త' (దత్తూరా) గింజల పొడిని ఆహారంలో కలిపి మారుతి సుతార్‌కు ఇచ్చినట్లు పోలీసులు కోర్టులో వెల్లడించారు.విషప్రయోగం అనంతరం ఆయన మరణించగా, మృతదేహాన్ని ముక్కలు చేసి ఆరు ప్లాస్టిక్ బకెట్లలో ఇంట్లోనే దాచిపెట్టినట్లు దర్యాప్తులో బయటపడింది.ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది.

-'రేర్ ఆఫ్ రేర్' కేసుగా పరిగణించిన కోర్టు

ఆర్థిక లాభం కోసం కన్నతండ్రినే హత్య చేయడం,అనంతరం మృతదేహాన్ని ముక్కలు చేసి సాక్ష్యాలను దాచిపెట్టేందుకు ప్రయత్నించడం అత్యంత క్రూరమైన చర్యగా కోర్టు అభిప్రాయపడింది.ఈ ఘటనను "రేర్ ఆఫ్ రేర్" కేసుగా పరిగణించి కొడుకు,కూతురుకు ఉరిశిక్ష విధించినట్లు పేర్కొంది. భార్యకు మాత్రం వయస్సు, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా జీవిత ఖైదు విధించింది.ఈ తీర్పు రాష్ట్రవ్యాప్తంగా సంచ లనం సృష్టించింది.కుటుంబ సంబంధాలు, ఆస్తి వివాదాలు ఎంత దారుణ పరిణామాలకు దారితీస్తాయో ఈ కేసు మరోసారి స్పష్టం చేసింది.

# నిరుద్యోగ యువకులరా జాగ్రత్త

-అడ్డదారులు వద్దు... కష్టపడండి... ఆర్టీసీ కొలువులు సాధించండి..!"
-నకిలీ ఆఫర్లతో నట్టేట మునగొద్దు.. నిరుద్యోగులారా అప్రమత్తంగా ఉండండి...
-ప్రతిభే మీ పెట్టుబడి... కష్టమే మీ ఉద్యోగం : టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి.



( జూన్ - 9- హంస కలంవార్త )

ఆర్టీసీ ఉద్యోగాల పేరిట మోసగాళ్ల చేతిలో చిక్కి మోసపోవద్దు టీజీఎస్ ఆర్టీసీ ( టి జి ఎస్ ఆర్ టి సి) లో ఉద్యోగ నియమకాలన్నీ పూర్తి పారదర్శకంగా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో మాత్రమే జరుగుతాయి. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేసే మధ్యవర్తులను, దళారులను అస్సలు నమ్మకండి. అడ్డదారులు తొక్కి జీవితాలను పాడుచేసుకోవద్దు.

-కష్టపడి చదివి, మీ ప్రతిభతోనే ఆర్టీసీ కొలువులు సాధించండి.

కొలువుల పేరుతో అమాయక నిరుద్యోగులను మోసం చేసే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవు నాగిరెడ్డి .

# బెల్లంపల్లి నియోజకవర్గం లో పర్యటించిన బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్



హంస కలం వార్త జూన్ 09 :

మంచిర్యాల జిల్లా ప్రతినిధి లింగంపల్లి మహేష్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటించిన బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.ఈ పర్యటన చర్చలు సమావేశాలతో సాగింది, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్ గారి ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లాలో విస్తృత పర్యటనకు శ్రీకారం చుట్టారు బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, బూత్ కమిటీలు సెక్టార్ కమిటీలు ఏర్పాటు జిల్లాలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు ప్రజా సమస్యల పరిష్కారానికి బహుజన్ సమాజ్ పార్టీ ముందు ఉంటదన్నారు, బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో త్వరలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి సంతోష్ కుమార్, బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జిలు గోలేటి నారాయణ, గోమాస బ్రహ్మానందము బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీతో కేసులను పరిష్కరించుకోండి

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




హంస కలం వార్త జూన్ 09 :

జూన్ 20న నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రజలకు సూచించారు. లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ నిర్వహణకు సంబంధించిన కేసులు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చిన్నచిన్న పెట్టి కేసులు తదితర రాజీ పడదగిన కేసులను సులభంగా పరిష్కరించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు."రాజీ మార్గమే రాజమార్గం" అనే భావనతో న్యాయ వ్యవస్థ కల్పించిన ఈ అవకాశాన్న సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది మరియు ఇతర అధికారులు రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారికి కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా రాజీ కుదిరేలా అవగాహన కల్పిస్తారని తెలిపారు.తమ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని భావించే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



హంస కలం వార్త జూన్ 09 :

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో రాంనగర్ ప్రాంతంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని,సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అల్పాహారం,మధ్యాహ్న భోజనం పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల లో భాగంగా బెల్లంపల్లిలో చేపట్టిన పాఠశాల పనులను పరిశీలించారు.కన్నేపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని,వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు.వర్షాకాలం సమీపిస్తున్నందున అంటు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న భోజనశాల,ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నెన్నెల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటలో 20శాతం అదనపు నమోదు సాధించాలి

**-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



హంస కలం వార్త జూన్ 09 :

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు,కాంప్లెక్స్ హెడ్మాస్టర్లతో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో విద్యా ప్రమాణాల మెరుగుదల, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు పలు కీలక అంశాలపై చర్చించారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఈ ఏడాది విద్యార్థుల నమోదును కనీసం 20 శాతం పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు.గతంలో జీరో ఎన్రోల్మెంట్ విద్యార్థులు లేని కారణంగా మూతపడిన పాఠశాలలను గుర్తించి,ఈ విద్యా సంవత్సరం నుండి వాటిని పునఃప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాకు కొత్తగా మంజూరైన 91 పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇన్స్ట్రక్టర్లను, ఆయాలను త్వరితగతిన నియమించాలన్నారు.విస్తృత ప్రచారం నిర్వహించి ఈ కేంద్రాలలో చిన్నారులను పెద్ద సంఖ్యలో చేర్పించడంతో పాటు,అవసరమైన మౌలిక వసతులను సమకూర్చాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా గ్యాస్ కనెక్షన్లు, మరుగుదొడ్ల సౌకర్యం ఉండాలన్నారు.ముఖ్యంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ర్యాంపులు,వెస్టన్ టాయిలెట్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు ఇప్పటికే మంజూరైన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్లు, కంప్యూటర్లు నిరంతరం పనిచేసే స్థితిలో ఉండేలా చూసుకోవాలని, ఇంటర్నెట్ సౌకర్యం లేని పాఠశాలల వివరాలతో తక్షణమే ప్రతిపాదనలు పంపాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను మెరుగుపరిచి,డిజిటల్ బోధన ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రాధాన్యత అని,అధికారులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి బడిబాటను విజయవంతం చేయాలని కోరారు.ఈ వెబెక్స్ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు హరికృష్ణ ,సూర్యనారాయణ,రేణుక దేవి,పూలన్, వెంకటేశ్వర్లు,మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వైద్యులపై దాడులను ఖండిస్తూ నీలోఫర్ డాక్టర్ల ఆందోళన

**-భద్రత కల్పించే వరకు విధుల బహిష్కరణ**

**-ఆస్పత్రిలో నిలిచిపోయిన సేవలు**



హంస కలం వార్త జూన్ 09 :

రాష్ట్రంలో వైద్యులపై వరుస దాడులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ నీలోఫర్ ఆస్పత్రి వైద్యులు మంగళవారం ఆందోళనకు దిగారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న వైద్యులకు తగిన రక్షణ లేకపోవడాన్ని నిరసిస్తూ నీలోఫర్ ఆస్పత్రి ప్రధాన ద్వారం ఎదుట ధర్నా నిర్వహించారు.ఇటీవల ఓ వైద్యుడిపై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన డాక్టర్లు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి,ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సిబ్బందికి భద్రత కల్పించాలని కోరారు.వైద్యుల ఆందోళన కారణంగా ఆస్పత్రిలో పలు విభాగాల్లో వైద్య సేవలు అంతరాయం కలిగాయి.ఓపీ సేవలతో పాటు ఇతర సేవలు కూడా కొంత మేర ప్రభావితమయ్యాయి. భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు విధులను బహిష్కరిస్తామని వైద్యులు హెచ్చరించారు.ఈ నేపథ్యంలో వైద్యులతో చర్చలు జరిపేందుకు డీఎంఈ (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్) నీలోఫర్ ఆస్పత్రికి చేరుకున్నారు.వైద్యుల సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలపై చర్చించినట్లు సమాచారం.వైద్యులపై దాడుల ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వైద్య సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నాలు కొనసాగిస్తోంది.

# పిల్లలకు చిన్నప్పటి నుంచే పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి

**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



హంస కలం వార్త జూన్ 09 :

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలు, గర్భిణులు భోజనం చేస్తారని అందువల్ల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు వారి భోజనం విషయంలో పరిశుభ్రతలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఐ.డి. ఒ సి సమావేశ మందిరంలో ప్రపంచ ఆహార భద్రత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వడిజర్లు, సి.డి.పి. ఒ లు పాల్గొనగా నవీన్ ఆహార భద్రత, పరిశుభ్రత పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతలు పాటించాలని, వంట చేసే ఆయాలు పరిశుభ్రంగా ఉండడం, చేతులు బాగా కడుక్కుని వంట సామానులు, ఆహార పదార్థాలు ముట్టుకోవడం వంటివి చేయాలని సూచించారు. కూరగాయలు బాగా కడిగిన అనంతరం వాటిని వాడటం, పాత్రలు సబ్బుతో కడిగి వేడి నీళ్లతో శుభ్రం చేసుకోవడం, స్టోర్ రూమ్ కు మంచి గాలి, వెలుతురు ఉండే విధంగా చూసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సరిగ్గా ఉడకని చికెన్ ఒక గర్భిణి తింటే గర్భిణితో పాటు కడుపులో ఉన్న శిశువు సైతం అనారోగ్యానికి గురవుతుందని ఉదాహరణగా చెప్పారు.అదేవిధంగా చిన్న పిల్లలు తినేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి విషయాలు చిన్నప్పటి నుంచే నేర్పించాలని చెప్పారు.జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కరుణాకర్, డి.సి.పి.ఓ రాంబాబు, సి.డి.పి. ఒ లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పంట పొలాల్లో 20 మొసలి పిల్లలు ప్రత్యక్షం...!

**-ఉమ్మడి మెదక్ జిల్లా సదాశివపేట మండలం మెలిగిరిపేటలో కలకలం**

**-60 మొసలి గుడ్ల గుర్తింపు**

**-మంజీరా అభయారణ్యానికి తరలించిన అటవీశాఖ అధికారులు**



హంస కలం వార్త జూన్ 09 :

ఉమ్మడి మెదక్ జిల్లా సదాశివపేట మండలం మెలిగిరిపేట గ్రామ శివారులో పంట పొలాల్లో 20 మొసలి పిల్లలు కనిపించడం స్థానికంగా కలకలం రేపింది.గ్రామ శివారులో పశువులను మేపేందుకు వెళ్లిన కాపరులు మొసలి పిల్లలను గుర్తించి వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఫారెస్టు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని మొసలి పిల్లలను సురక్షితంగా పట్టుకున్నారు.అనంతరం పరిసర ప్రాంతాలను పరిశీలించగా దాదాపు 60 మొసలి గుడ్లు కూడా గుర్తించారు.దీంతో ఆ ప్రాంతంలో మరిన్ని మొసళ్లు ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.అటవీశాఖ అధికారులు మొసలి పిల్లలు, గుడ్లను సంగారెడ్డి సమీపంలోని మంజీరా అభయారణ్యంలోని మొసళ్ల సంరక్షణ కేంద్రానికి తరలించారు.సమీపంలోని చెరువులు,మెలిగిరిపేట ప్రాజెక్టు జలాశయంలో పెద్ద సంఖ్యలో మొసళ్లు ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు.గ్రామ శివారులో మొసలి పిల్లలు,గుడ్లు వెలుగులోకి రావడంతో రైతులు,గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు.అయితే అటవీశాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి 20 మొసలి పిల్లలు, 60 గుడ్లను తరలించడంతో పరిసర గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటన నేపథ్యంలో స్థానిక చెరువులు,నీటి వనరుల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారైన వస్త్రాలు..సీఎం ప్రశంసలు

**-రీసైక్లింగ్ ద్వారా రూపొందించిన కండువా, చొక్కాను పరిశీలించిన ముఖ్యమంత్రి**




హంస కలం వార్త జూన్ 09 :

పర్యావరణ పరిరక్షణకు దోహదపడే వినూత్న కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.వాడి పడేసిన ప్లాస్టిక్ నీళ్ల బాటిళ్లను రీసైక్లింగ్ చేసి తయారు చేసిన వస్త్రాలను ముఖ్యమంత్రి పరిశీలించి ప్రశంసించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మెడలో ధరించిన కండువాతో పాటు చేతిలో ప్రదర్శించిన చొక్కా కూడా ప్లాస్టిక్ వ్యర్థాలను శుద్ధి చేసి రూపొందించిన ప్రత్యేక వస్త్రాలతో తయారు చేసినవేనని అధికారులు వివరించారు.ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగకరమైన ఉత్పత్తులుగా మార్చడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా,సుస్థిర అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని తెలిపారు.ప్లాస్టిక్ బాటిళ్లను సేకరించి,శుద్ధి చేసి,ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో ఫైబర్గా మార్చి వాటితో వస్త్రాలను తయారు చేస్తున్న విధానాన్ని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.ఈ కార్యక్రమం వ్యర్థాల నిర్వహణలో ఆదర్శప్రాయంగా నిలుస్తోందని సీఎం అభిప్రాయపడ్డారు.ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ను ప్రోత్సహిస్తూ వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్న సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ను ముఖ్యమంత్రి అభినందించారు.పర్యావరణ హిత కార్యక్రమాలను మరింత విస్తరించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.వ్యర్థాలను సంపదగా మార్చే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందాలి

-విద్యార్థులందరికీ నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు కల్పించాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



హంస కలం వార్త జూన్ 09 :

ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ కార్పొరేట్ స్థాయి విద్యను అందించడంతోపాటు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. పాఠశాలలు త్వరలో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం విద్యాశాఖ అధికారులతో కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించే విధంగా విద్యాబోధన సాగాలని సూచించారు. ఇప్పటికే మండలాలకు పాఠ్యపుస్తకాల పంపిణీ దాదాపు పూర్తయిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాలను మరింత మెరుగుపర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని విద్యాసంస్థల్లో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పాఠశాలలు, వసతి గృహాలు, వంటశాలలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని పేర్కొన్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతున్నందున, వసతి గృహాల్లో నిల్వ ఉన్న ఆహార పదార్థాల గడువు తేదీలను పరిశీలించి, నాసిరకం లేదా గడువు ముగిసిన సరుకులు వినియోగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యమైన భోజనాన్ని అందించడంలో మెస్ కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ భోజన ప్రమాణాలు, ఆహార పదార్థాల నాణ్యతను మెస్ కమిటీ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. స్టోర్ రూమ్‌లలో కూరగాయలు, ఇతర వస్తువులను సక్రమంగా భద్రపరచాలని తెలిపారు. వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని, తప్పనిసరిగా మాస్కులు, ఏప్రాన్‌లు, తల టోపీలు ధరించాలని ఆదేశించారు. వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రపరచడంతో పాటు వంటశాలల్లో మిగిలిన ఆహారం, చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించి పరిశుభ్ర వాతావరణం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు వసతి గృహాల్లో ఏఎన్ఎంలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, ఎంఈఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరకొండ సీఐ కార్యాలయంపై జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

-పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష

-నాణ్యమైన దర్యాప్తుకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలు



హంస కలం వార్త జూన్ 09 :

నల్లగొండ జిల్లా పోలీసు శాఖలో పరిపాలనా పనితీరు,కేసుల దర్యాప్తు పురోగతి,రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం దేవరకొండ సీఐ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని గ్రేవ్ కేసుల క్రైమ్ ఫైల్స్,పెండింగ్ కేసుల రికార్డులు, ఇతర దర్యాప్తు సంబంధిత పత్రాలను ఎస్పీ సవివరంగా పరిశీలించారు.బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం హత్యలు,దోపిడీలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు,సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని, ప్రతి కేసులో పటిష్టమైన ఆధారాలు సేకరించి నిందితులకు చట్టపరమైన శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సీసీటీఎన్ఎస్ నమోదు విధానం, డిజిటల్ రికార్డుల నిర్వహణ,కోర్టు డిస్పోజల్ కేసుల ఫాలోఅప్,వారెంట్ల అమలు తదితర అంశాలపై కూడా ఎస్పీ సమీక్ష నిర్వహించారు.ప్రజల్లో పోలీసు శాఖపై మరింత విశ్వాసం పెరిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేసిన ఎస్పీ,ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ వెంకట్ రెడ్డి,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలనే అందించాలి

-ఎరువులు,విత్తనాలపై అధిక ధరలు వసూలు చేయరాదు

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



హంస కలం వార్త జూన్ 09 :

రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.సోమవారం సాయంత్రం సోన్ మండల కేంద్రంలోని బాలకిషన్ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణంలోని ఎరువులు విత్తనాల స్టాక్,క్రయ విక్రయాల రిజిస్టర్లను తనిఖీ చేశారు.రిజిస్టర్ లలోని వివరాలను ఆన్లైన్ వివరాలతో సరిపోల్చారు. క్రయవిక్రయాలకు సంబంధించిన రికార్డులన్నీ పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో తేడాలు ఉండరాదన్నారు.పలు కంపెనీల విత్తనాల లేబుళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులకు ఎట్టి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలను అమ్మరాదని హెచ్చరించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని అన్నారు. రైతుల నుంచి విత్తనాలు,ఎరువులకు నిర్దేశించిన ధర కన్నా ఎక్కువ డబ్బులు వసూలు చేయరాదని చెప్పారు. రైతులు కొనుగోలు చేసిన వాటికి తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. ఎరువులు విత్తనాల కృత్రిమ కొరత సృష్టించినా,నకిలీవి అమ్మినా,అధిక ధరకు అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతకుముందు డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అందివ్వాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్,తహసిల్దార్ సంతోష్,వ్యవసాయ, రెవెన్యూ తదితర శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు

-మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-ఏదులాపురం మునిసిపల్ పరిధిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ కరుణగిరి నూతన శాఖ ప్రారంభం..

హంస కలం వార్త జూన్ 09 :

రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు అందనున్నాయని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలోని కరుణగిరిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) నూతన శాఖను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులు, సాధారణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఈ నూతన శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన ఆర్థిక సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.సహకార రంగం అభివృద్ధి చెందితే రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని, వ్యవసాయ రుణాలు, పొదుపు పథకాలు, ఇతర బ్యాంకింగ్ సేవలు ప్రజలకు సత్వరంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు వెల్లడించారు. డీసీసీబీ విస్తరణతో స్థానిక ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సిపి



సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ నవీన్, డీసీఓ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నమ్మకమే ఈ ప్రభుత్వ బలం

-మీడియా సమావేశంలో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హంస కలం వార్త జూన్ 09 :

ఖమ్మం: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తోందని, ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకం, విశ్వాసానికి పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' విజయవంతం కావడమే నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ జూలై 12 నాటికి పూర్తి కాబోతోందని వెల్లడించారు.

-14 క్లస్టర్లలో వెల్లువెత్తిన జనసందోహం.. 24వేల పైచిలుకు దరఖాస్తులు..

పాలేరు నియోజకవర్గాన్ని 14 క్లస్టర్లుగా వర్గీకరించి, గత 25 నుండి 30 రోజులుగా 'ప్రజల వద్దకే ప్రభుత్వం' అనే నినాదంతో ప్రజా దర్బార్ నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. సోమవారంతో ఆఖరి విభాగం పూర్తయిందని, ఈ కార్యక్రమాల ద్వారా దాదాపు 25వేల మంది ప్రజలను తాను వ్యక్తిగతంగా కలిసి, వారి సమస్యలను స్వయంగా కళ్లారా చూసి, చెవులారా విన్నానని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజా దర్బార్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి మొత్తం 24వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 11,000 అర్జీలు, ఆసరా పింఛన్ల కోసం 5,200 అర్జీలు అందినట్లు వివరించారు. అలాగే గృహజ్యోతి పథకం దరఖాస్తులతో పాటు అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, తాగునీరు వంటి స్థానిక సమస్యలపై కూడా ప్రజలు పెద్ద ఎత్తున వినతులు సమర్పించారని చెప్పారు.

-భూ భారతి చట్టంతో సాదాబైనామాల సమస్యకు శాశ్వత పరిష్కారం..

గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చే ముందు సాదాబైనామాల అప్‌లోడ్‌కు అవకాశం ఇచ్చి, ఆ తర్వాత చట్టంలో చేర్చకుండా రైతులను గాలికి వదిలేసిందని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 9,26,000 సాదాబైనామా దరఖాస్తుల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రి మండలి నిబంధనలను సవరించిందని తెలిపారు. గతంలో భూమి అమ్మిన వారి సమ్మతి కూడా కావాలనే నిబంధన ఉండేదని, కానీ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అమ్మిన వారి సమ్మతి అవసరం లేకుండా నిబంధనలు మార్చామన్నారు. ఇప్పటికే ఐదున్నర లక్షల దరఖాస్తులను గుర్తించి నోటీసులు ఇచ్చామని, మిగిలిన వాటికి మరో 15 రోజుల్లో నోటీసుల ప్రక్రియ పూర్తవుతుందని, చట్టప్రకారం 30 రోజుల నోటీసు గడువు తర్వాత అర్హులైన అన్ని సాదాబైనామాలను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

-ఆధునిక డిజిటల్ సర్వే.. సాగులో ఉన్న వారికే భూమి పట్టాలు..

తరతరాలుగా భూమి సాగులో ఉన్నా పట్టా పుస్తకాలు రావట్లేదని ఆవేదన చెందుతున్న రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి ఆధునిక భూ సర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం (కాకరవాయి) గ్రామంలో ఇప్పటికే ఈ సర్వే విజయవంతంగా పూర్తయిందన్నారు. క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న వారికే పట్టా పుస్తకాలు ఇస్తూ, లేని వారివి రద్దు చేసే చట్టాన్ని తెచ్చామని, ప్రజా దర్బార్‌లో వచ్చిన 4,300 భూ సమస్యల దరఖాస్తుల్లో దాదాపు 2,300 అప్లికేషన్లను ప్రత్యేక కార్యాచరణ ద్వారా త్వరలోనే పరిష్కరించబోతున్నామని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ అవసరాల కోసం కొంత భూమి సేకరిస్తే ఆ సర్వే నెంబర్ మొత్తం నిషేధిత జాబితాలో పెట్టే పాత విధానాన్ని సవరించి, పట్టా భూములను ఆ నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియను దాదాపు పూర్తి చేశామన్నారు.

-నిర్ణీత కాలపరిమితిలోగా గృహాలు, ఇళ్ల స్థలాల కేటాయింపు..

ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి అధికారుల యంత్రాంగాన్ని విభజించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కనీసం 45 రోజుల సమయం పడుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన వారి దరఖాస్తులను విడతలవారీగా అందజేస్తామని, అలాగే ఇళ్ల స్థలాల కోసం 1,500 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇళ్ల స్థలాల కోసం సేకరించిన భూములను గుర్తించాలని అధికారులను ఆదేశించామని, ఎక్కడైతే నివాసానికి యోగ్యమైన ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో వాటిని సేకరించి రాబోయే కొద్ది రోజుల్లో ఇళ్ల స్థలాల సమస్యను కూడా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

-ప్రతిపక్షాల బురదజల్లే రాజకీయాలను తిప్పికొట్టిన ఓటర్లు..

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రజాప్రతినిధులు, పదేళ్లు దొరపాలన సాగించిన మాజీ మంత్రులు రాజకీయ దురుద్దేశంతో, స్వలాభం కోసం ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని, వారి మాటల్లో ఎలాంటి నిజం లేదని మంత్రి కొట్టిపారేశారు. ప్రతిపక్షాలు చేసే విమర్శల్లో ప్రజలకు ఉపయోగపడే న్యాయమైన అంశాలు ఉంటే పంతాలకు పోకుండా సానుకూలంగా తీసుకుని తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజా దర్బార్‌కు వచ్చిన వారు కేవలం కాంగ్రెస్ శ్రేణులు మాత్రమే కాదని, అన్ని పార్టీలకు చెందిన పేద ప్రజలు ప్రభుత్వంపై పూర్తి నమ్మకంతో వచ్చారని మంత్రి అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఈ ప్రభుత్వం ఖచ్చితంగా మా సమస్యలు తీరుస్తుందనే అచంచల విశ్వాసం ప్రజల్లో కనిపించిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఉప ఎన్నికలు.. ఏవైనా సరే ఓటరు స్పష్టమైన తీర్పుతో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

-మొదటిపేజీ తరువాయి

## అంగన్‌వాడీల జీతాలు చెల్లించాలంటూ డిమాండ్

ఎదుర్కొంటున్న 62 వేల మంది అంగన్‌వాడీ సోదరీమణుల కష్టాలు మీకు కనిపించడం లేదా?. నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పకుండా వారి ఉసురు తగులుతుంది. సాటి మహిళల కన్నీటి గోసను మహిళా మంత్రిగా ఉన్న సీతక్క అర్థం చేసుకోకపోవడం శోచనీయం. గత ప్రభుత్వంలో అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారి గౌరవాన్ని పెంచారు. వారు వర్కర్లు కాదని, టీచర్లని పేర్కొంటూ హోదాను ఉన్నతీకరించారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేది. కానీ, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల జీతాన్ని రూ.13,650కు, మినీ అంగన్‌వాడీ టీచర్ల జీతాన్ని రూ.7,800కు, అంగన్‌వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800కు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.18వేలకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. మాయమాటలు చెప్పి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీగతీ లేదు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం చూపించి, అధికారంలోకి వచ్చాక అబద్ధాల ప్రచారం చేస్తున్నట్లు కాంగ్రెస్ వైఖరి ఉంది. సమస్యల పరిష్కారం కోసం 'ఛలో సెక్రటేరియట్' పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించింది. అంగన్‌వాడీలపై పోలీసులను ప్రయోగించి దుర్మార్గమైన చరిత్రను కాంగ్రెస్ మూటకట్టుకుంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. మీ పాలనను అన్ని వర్గాల ప్రజలు ఛీ కొడుతున్నారన్న విషయాన్ని గుర్తించండి. పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీల వేతనాలను తక్షణమే చెల్లించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అంటూ పోస్టు పెట్టారు.

## విదేశీ పనిమనుషులపై తెలంగాణ పోలీసుల నిఘా..

తెలంగాణలో నేపాల్ సహా ఇతర దేశాల నుంచి వచ్చి గృహ కార్మికులుగా పనిచేస్తున్న వారిపై రాష్ట్ర పోలీసులు నిఘా పెంచారు. ముఖ్యంగా నేపాలీ పనిమనుషుల వివరాలతో కూడిన సమగ్ర డేటాబేస్‌ను రూపొందించాలని డీజీపీ సీవీ ఆనంద్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల కాలంలో నేపాల్‌కు చెందిన కొందరు పనిమనుషులు వరుస నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో, భద్రతను పటిష్ఠం చేసేందుకు పోలీస్ యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో డీజీపీ ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గత నెలలో హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో నివాసం ఉంటున్న ఓ విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్యను హత్య చేసి, నగదు, ఆభరణాలతో పరారైన కేసులో నేపాలీ పనిమనిషి, ఆమె సహచరుల ప్రమేయం ఉన్నట్లు తేలింది. మరో ఉదంతంలో, నేపాలీ దంపతులు యజమానులకు మత్తుమందు ఇచ్చి విలువైన వస్తువులను దోచుకెళ్లారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. రాష్ట్రంలో ఇప్పటికే 'మీ సురక్ష' కార్యక్రమం ద్వారా 39,000 మందికి పైగా గృహ కార్మికుల వివరాలను సేకరించగా, వారిలో దాదాపు 1,200 మంది నేపాల్‌కు చెందిన వారు ఉన్నట్లు గుర్తించారు. విదేశీ పనిమనుషుల నివాస, ఉపాధి వివరాలను పక్కాగా నమోదు చేయడం ద్వారా వారి కదలికలను నిరంతరం పర్యవేక్షించడం సులభమవుతుందని డీజీపీ అభిప్రాయపడ్డారు. డేటా ఆధారిత పోలీసింగ్‌ను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా ఈ డేటాబేస్‌ను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎవరైనా కొత్త వారిని పనిలో చేర్చుకునే ముందు, యజమానులు తప్పనిసరిగా వారి పూర్వాపరాలను పోలీసుల ద్వారా ధ్రువీకరించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

## బాసర గోదావరిలో గల్లంతైన ముగ్గురి మృతదేహాల వెలికితీత

నిర్మల్ జిల్లా బాసరలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు గోదావరి నదిలో పుణ్యస్నానం చేస్తూ ఈరోజు (మంగళవారం) గల్లంతై మృతిచెందారు. ఈ ఘటనతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనపై బాసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని కాచిగూడ చప్పల్ బజార్ ప్రాంతానికి చెందిన కుటుంబ సభ్యులు బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనం కోసం ఇవాళ వచ్చారు. దర్శనానికి ముందు గోదావరి నదిలో పుణ్యస్నానం చేస్తుండగా ముగ్గురు సోదరులు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ బృందాలు, గజ ఈతగాళ్లు రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి. కొన్ని గంటల పాటు గాలింపు చర్యలు చేపట్టిన అనంతరం గజ ఈతగాళ్లు.. ముగ్గురి మృతదేహాలను వెలికితీశారు. మృతులను హైదరాబాద్‌కు చెందిన చంద్రశేఖర్ (38), రామచందర్ (36), మల్లేశ్ కుమార్ (31)గా గుర్తించారు. ముగ్గురూ సొంత అన్నదమ్ములేనని అధికారులు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు ఒకేసారి మృతిచెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన బాసర, కాచిగూడలో తీవ్ర విషాద ఛాయలు నింపగా, స్థానికులను కూడా కలచివేసింది. గోదావరి నదిలో స్నానాలు చేసే సమయంలో భక్తులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, లోతైన ప్రాంతాలకు వెళ్లవద్దని పోలీసులు సూచించారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా దమ్మపేట మండలంలోని కట్కూరు, వీరభద్రునిగుంపు, పట్వారిగూడెం, మద్దులగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు. పట్వారిగూడెం గ్రామంలో రాజుపల్లి గ్రామానికి చెందిన 38 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. అనంతరం రూ.2.22 కోట్ల వ్యయంతో పట్వారిగూడెం ఆర్‌డబీ రోడ్డు నుండి పాకలగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.1.93 కోట్లతో మొద్దులగూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి రెడ్డాలపాడు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ నిర్మాణ పనులకు, రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో మామిళ్లవారిగూడెం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కేవలం తొమ్మిది నెలల్లోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల వ్యయంతో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు . అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా 4,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. కుల, మత, పార్టీ భేదాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను ఆపకుండా కొనసాగిస్తున్నామని మంత్రి అన్నారు . రాష్ట్రవ్యాప్తంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టామని, 99 పాఠశాలల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా కేటాయిస్తామని చెప్పారు. మారుమూల గిరిజన ప్రాంతాలైన పూసుకుంటలో , కొండ రెడ్లు, గుత్తి కోయలు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించడం ద్వారా పేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. అశ్వారావుపేటలో 100 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, ఏటీ సి కళాశాలలను మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టణంలో స్థల సమస్య ఉన్నప్పటికీ ఐదు ఎకరాల్లో గ్రౌండ్ ప్లస్ త్రీ విధానంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి స్థలం లేని పేదలకు అందజేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించడం జరిగిందన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించనున్నాయని తెలిపారు. అత్యాధునిక తరగతి గదులు, హాస్టళ్లు, క్రీడా ప్రాంగణాలు, లైబ్రరీలు, ఇతర సౌకర్యాలతో ఈ పాఠశాలలు నిర్మించబడుతు న్నాయని చెప్పారు. ఈ పాఠశాలలు అందుబాటులోకి వస్తే ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటకు మడమ తిప్పకుండ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. 129 ఎకరాల్లో కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రభుత్వం చొరవ తో 911 సర్వే నంబర్ పరిధిలో సర్వే పూర్తి అయిందని , 152 సర్వే నంబర్ పరిధిలో జాయింట్ సర్వే నిర్వహించాలని మంత్రిని కోరారు . దొంతికుంట చెరువు ఆధునికీకరణకు రూ.5.70 కోట్లతో పనులు చేపడుతున్నామని, పూసుకుంట వంటి గిరిజన ప్రాంతాల్లో 100 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు . జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్నామని తెలిపారు. విశాలమైన తరగతి గదులు, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, క్రీడా ప్రాంగణాలు, హాస్టల్ వసతులు, కిచెన్, డైనింగ్ హాల్, లైబ్రరీ వంటి అన్ని సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అన్ని శాఖల సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక విద్యాసంస్థ అశ్వారావుపేట నియోజకవర్గ విద్యారంగ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, అశ్వారావుపేట మునిసిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, ఆత్మ కమిటీ చైర్మన్,ప్రజాప్రతినిధులు, నిర్మాణ శాఖ పి డి సావేరామ్,జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు

-మొదటిపేజీతరువాయి:

రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు అందనున్నాయని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలోని కరుణగిరిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) నూతన శాఖను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులు, సాధారణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఈ నూతన శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన ఆర్థిక సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.సహకార రంగం అభివృద్ధి చెందితే రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని, వ్యవసాయ రుణాలు, పొదుపు పథకాలు, ఇతర బ్యాంకింగ్ సేవలు ప్రజలకు సత్వరంగా అందేలా చర్యలు తీసుకుంటు న్నామని మంత్రులు వెల్లడించారు. డీసీసీబీ విస్తరణతో స్థానిక ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ నవీన్, డీసీఓ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ లో భారీ వర్షం... పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

-తెలంగాణకు రెండ్రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ
-ఈదురుగాలులకు కూలిన చెట్లు, నిలిచిన విద్యుత్ సరఫరా
-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

-మొదటిపేజీతరువాయి:

నైరుతి రుతుపవనాల ఆగమనానికి ముందే తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తగా, రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. రానున్న రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, మంగళవారం రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం కూడా వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఇదే తరహా వాతావరణం కొనసాగనుంది. వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశిస్తున్న తరుణంలో ఈ వర్షాలు కురుస్తున్నాయి. ఇవి వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తున్నప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల నివాసితులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

### హైదరాబాద్‌లో భారీ వర్షం

గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న భాగ్యనగరవాసులకు మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ఉపశమనం కలిగించింది. ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన కుండపోత వాన కారణంగా నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, మియాపూర్, హైటెక్ సిటీ, చందానగర్, ముషీరాబాద్, లక్డీకాపూల్, సరూర్‌నగర్, కోఠి, అబిడ్స్, బషీర్‌బాగ్, ట్యాంక్ బండ్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, బాగ్ లింగంపల్లి, రాంనగర్ సహా అనేక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీరు నిలిచిపోయి, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.

ఈదురు గాలుల ధాటికి రాంనగర్ వీఎస్టీ రోడ్డు, హైదర్‌గూడ తదితర ప్రాంతాల్లో చెట్లు నేలకూలడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ముషీరాబాద్‌తో పాటు నగరంలోని పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## నిర్మాతగా మారిన నాగచైతన్య.. కీలక పాత్రలో భూమిక చావ్లా



అక్కినేని నాగచైతన్య కెరీర్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సస్పెన్స్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'దూత' సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల 'దూత-2' పూజా కార్యక్రమాలతో పాటు షూటింగ్ కూడా అధికారికంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు నాగార్జున ముఖ్య అతిథిగా విచ్చేసి క్లాప్ కొట్టారు. ఈ సిరీస్ ద్వారా నాగచైతన్య సరికొత్తగా నిర్మాత అవతారమెత్తడం విశేషం. చైతన్య నిర్మిస్తున్న తొలి ప్రాజెక్ట్ ఇదే. అమెజాన్ ప్రైమ్ వీడియోలో రాబోతున్న ఈ సీజన్‌కు కూడా విక్రమ్ కె. కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఫస్ట్ సీజన్‌లోని పార్వతి తిరువోతు, ప్రియా భవానీ శంకర్ ఈసారి కూడా అలరించనున్నారు. కాగా, ఈ సైకలాజికల్ థ్రిల్లర్‌లో ప్రముఖ నటి భూమిక చావ్లా ఒక కీలక పాత్రలో నటిస్తోంది. గతంలో వీరిద్దరూ 'సవ్యసాచి' (2018) లో కలిసి నటించారు. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ ఈ క్రేజీ కాంబినేషన్ రిపీట్ కానుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.



# ఆయన నటన గురించి మాటల్లో చెప్పలేను: సంయుక్త మీనన్


**-విజయ్ సేతుపతి నటనను ప్రత్యక్షంగా చూడటం ఓ విభిన్న అనుభూతి అని చెప్పిన సంయుక్త**
**-ఆయన పాత్రలోకి మారే విధానం చాలా సహజంగా ఉంటుందని ప్రశంస**
**-స్లమ్‌డాగ్ చిత్రంలో తనది ఎంతో సవాలుతో కూడిన పాత్ర అని వెల్లడి**
**-దర్శకుడు పూరి జగన్నాథ్ పనితీరు, వేగం అద్భుతమని కితాబు**



మలయాళం, తెలుగు చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న నటి సంయుక్త మీనన్, ప్రముఖ నటుడు విజయ్ సేతుపతిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆయనతో కలిసి 'స్లమ్‌డాగ్ -- 33 టెంపుల్ రోడ్' చిత్రంలో నటిస్తున్న ఆమె, విజయ్ నటనను ప్రత్యక్షంగా చూడటం ఒక అద్భుతమైన అనుభూతి అని తెలిపారు. ఆయన సెట్‌లో ఉన్నప్పుడు, తెరపై చూసేదానికంటే భిన్నమైన శక్తిని తీసుకొస్తారని ఆమె అభిప్రాయపడ్డారు. విజయ్ సేతుపతితో కలిసి పనిచేయడం గురించి సంయుక్త మాట్లాడుతూ, "నేను విజయ్ సర్‌కు పెద్ద అభిమానిని. ఆయన నటనను దగ్గర నుంచి చూడటం మాటల్లో చెప్పలేను. ఒక పాత్రలోకి ఆయన మారే తీరు చాలా సహజంగా ఉంటుంది. డైలాగ్స్ చెబుతుంటే, అవి నిజంగా తనలో నుంచే వస్తున్నట్లు అనిపిస్తుంది. ఒక సహనటిగా ఆ ప్రక్రియను చూడటం నాకు దక్కిన అదృష్టం" అని వివరించారు. 'స్లమ్‌డాగ్' చిత్రంలో తన పాత్ర గురించి చెబుతూ, "ఇందులో నా పాత్ర చాలా అందమైనది, ఎన్నో విభిన్న కోణాలు ఉంటాయి. నటిగా ఇది నాకు ఒక పెద్ద సవాల్. ఇలాంటి ప్రత్యేకమైన పాత్ర చేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది" అని సంయుక్త మీనన్ అన్నారు. ఈ చిత్ర దర్శకుడు పూరి జగన్నాథ్ పనితీరును కూడా సంయుక్త మెచ్చుకున్నారు. "పూరి సర్ దర్శకత్వం చేసే విధానం చాలా స్టైలిష్‌గా, అందంగా ఉంటుంది. ఆయన సమయానికి షూటింగ్ మొదలుపెట్టి, అనుకున్నదానికంటే ముందే పూర్తి చేస్తారు. ఆయన పనితీరు చూడటం ఎంతో అద్భుతంగా అనిపిస్తుంది" అని తెలిపారు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం జూన్ 19న థియేటర్లలో విడుదల కానుంది.

# భారత్‌లో నోలన్ సినిమా క్రేజ్.. 'ది ఒడిస్సీ' టికెట్ ధర రూ. 3,300.. అయినా హాట్ కేకుల్లా అమ్మకాలు!

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న స్టార్ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ సినిమా వస్తోందంటే ఆ సందడే వేరు. ఆయన దర్శకత్వంలో రాబోతున్న కొత్త చిత్రం 'ది ఒడిస్సీ' విషయంలోనూ ఇదే జరుగుతోంది. నిన్న (జూన్ 8న) భారత్‌లో ఈ సినిమా ఐమ్యాక్స్ షోల కోసం అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కాగా, టికెట్ ధరలు చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ముంబై, పూణె వంటి నగరాల్లో ప్రీమియం సీట్ల ధరలు ఏకంగా రూ. 3,000 నుంచి రూ. 3,300 వరకు పలుకుతున్నాయి. దేశంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సినిమా టికెట్లలో ఇవే అత్యంత ఖరీదైనవి కావడం గమనార్హం. అయితే, ధరలు ఆకాశాన్న ంటుతున్నా డిమాండ్ ఏమాత్రం తగ్గలేదు. బుకింగ్స్ ఓపెన్ అయిన నిమిషాల వ్యవధిలోనే పలు షోలకు సంబంధించిన టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. ఇది చూసి ట్రేడ్ విశ్లేషకులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, నగరాల మధ్య టికెట్ ధరల్లో ఇంత భారీ వ్యత్యాసం ఉండటంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. ఒకే సినిమా అనుభూతికి ఒక్కో నగరంలో ఒక్కో ధర ఎందుకుందని చాలా మంది అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఈ క్రేజ్‌పై 'ఎక్స్'





(ట్విట్టర్) వేదికగా అభిమానులు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. "భారత్‌లో ఇప్పటివరకు ఎన్నడూ చూడని అత్యధిక టికెట్ ధర ఇది. నోలన్ ఒక పెద్ద బ్రాండ్ అనడానికి ఇదే నిదర్శనం" అని ఒక యూజర్ పోస్ట్ చేశారు. "భారత్‌లో ప్రమోషన్ కోసం చిత్రబృందం రాకపోయినా టికెట్లు నిమిషాల్లో అమ్ముడయ్యాయి. కేవలం పేరుతోనే సినిమాను అమ్మగలగడం క్రిస్టోఫర్ నోలన్ లెగసీ" అని మరో అభిమాని కామెంట్ చేశారు. కొందరైతే, నోలన్ సినిమాలు చిత్రీకరించే ఐమ్యాక్స్ 70ఎంఎం ఫార్మాట్‌లో ప్రదర్శించే థియేటర్లు భారత్‌లో చాలా తక్కువగా ఉన్నాయనే విషయాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు.

**-ది ఒడిస్సీ' విశేషాలు**

అకాడమీ అవార్డు గ్రహీత క్రిస్టోఫర్ నోలన్ స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది. గ్రీకు కవి హోమర్ రాసిన ఇతిహాసం 'ఒడిస్సీ' ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. ట్రాయ్ పతనం తర్వాత తన స్వస్థలమైన ఇథాకాకు తిరిగి వెళ్లేందుకు రాజు ఒడిస్సియస్ చేసిన ప్రమాదకర ప్రయాణమే ఈ చిత్ర కథ. ఒడిస్సియస్‌గా మ్యాట్ డామన్, ఆయన కుమారుడు టెలిమాకస్‌గా టామ్ హాలండ్, భార్య పెనెలోప్‌గా యాన్ హాత్వే నటిస్తున్నారు. వీరితో పాటు జెండయా, రాబర్ట్ ప్యాటిన్సన్, లుపిటా యోంగో, చార్లీజ్ థెరాన్, జోన్ బెర్న్‌తాల్ వంటి భారీ తారాగణం ఈ చిత్రంలో ఉంది. నోలన్, ఎమ్మా థామస్ తమ సొంత బ్యానర్ సింకాపీపై ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా జులై 17న విడుదల కానుంది.

## స్నేహితురాలి అంత్యక్రియల్లో కన్నీటిపర్యంతమైన సల్మాన్ ఖాన్!

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తమ కుటుంబానికి చిరకాల మిత్రురాలు, అత్యంత ఆత్మీయురాలైన కుముద్ రాణే అంత్యక్రియల్లో ఆయన కన్నీటిపర్యంతమయ్యారు. మంగళవారం ముంబైలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సల్మాన్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని, ఆమెకు కడసారి వీడ్కోలు పలికారు. శ్మశానవాటిక వద్ద సల్మాన్ చేతులు జోడించి, కన్నీటిని ఆపుకోవడానికి ప్రయత్నిస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ కార్యక్రమంలో సల్మాన్ తల్లి సల్మా ఖాన్, సవతి తల్లి హెలెన్, సోదరులు సోహైల్ ఖాన్, అర్బాజ్ ఖాన్, సోదరి అర్పితా ఖాన్ శర్మ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు నటి మలైకా అరోరా, నటుడు చంకీ పాండే కూడా హాజరై నివాళులు అర్పించారు. సల్మాన్ ఖాన్ కుటుంబంతో కుముద్ రాణేకి వృత్తిపరంగా, వ్యక్తిగతంగా దశాబ్దాల కాలంగా విడదీయలేని అనుబంధం ఉంది. కాగా, మే నెల ప్రారంభంలోనే సల్మాన్ తన మరో సన్నిహిత మిత్రుడు సుశీల్ కుమార్‌ను కోల్పోయారు. సుమారు 42 ఏళ్లుగా ఆయన తనకు సోదర సమానుడని అప్పట్లో సల్మాన్ గుర్తుచేసుకున్నారు. నెల రోజుల వ్యవధిలోనే ఇద్దరు ఆత్మీయులను కోల్పోవడంతో సల్మాన్ తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ నేపథ్యంలో, "ధైర్యంగా ఉండండి భాయిజాన్" అంటూ ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా ధైర్యం చెబుతున్నారు.



# సినిమా మారాల్సిన సమయం వచ్చేసింది.. హీరోల రెమ్యూనరేషన్లపై కంగనా రనౌత్ కీలక వ్యాఖ్యలు

**-నటీనటుల అధిక ఫీజుల అంశంపై స్పందించిన కంగనా రనౌత్**
**-సినిమా ఆడనప్పుడు పెట్టిన ప్రతి ఖర్చూ ఎక్కువే అనిపిస్తుందని వ్యాఖ్య**
**-మారుతున్న సమాజానికి అనుగుణంగా సినిమా కూడా అభివృద్ధి చెందాలని సూచన**
**-ప్రేక్షకులు తమను తాము చూసుకునే కథలు రావాలన్న నటి స్మితా తాంబే**
**-ఈ నెల 12న కంగనా కీలక పాత్రలో 'భారత్ భాగ్య విధాత' విడుదల**

బీజేపీ ఎంపీ, ప్రముఖ నటి కంగనా రనౌత్ సినిమా పరిశ్రమపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వేగంగా మారుతున్న సమాజానికి అనుగుణంగా సినిమా కూడా నిరంతరం అభివృద్ధి చెందాలని ఆమె అభిప్రాయపడ్డారు. నటీనటులు అధిక మొత్తంలో పారితోషికాలు తీసుకోవడం వల్లే సినిమాలు నష్టపోతున్నాయా? అన్న ప్రశ్నకు ఆమె స్పందిస్తూ.. ఒక సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైనప్పుడు పెట్టిన ప్రతి ఖర్చూ భారంగానే అనిపిస్తుందని అన్నారు. "ఆదాయం తగ్గినప్పుడు ఇంట్లో ఖర్చులు ఎలాగైతే తగ్గించు కుంటామో, అలాగే సినిమా పరిశ్రమ కూడా మారాలి. ప్రేక్షకుల అభిరుచులు, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసుకోవాలి" అని కంగనా వివరించారు. ఇదే కార్యక్రమంలో 'భారత్ భాగ్య విధాత' చిత్రంలో కంగనాతో కలిసి నటించిన స్మితా తాంబే మాట్లాడుతూ.. "ప్రేక్షకులు ప్రతి కథలోనూ తమ ఉనికిని, తమ జీవితానికి దగ్గరగా ఉండే అంశాలను వెతుక్కుంటారు. సామాన్య ప్రేక్షకులకు, సినిమా కథలకు మధ్య సంబంధం ఎంతగా పెరిగితే, వారిని అంతగా ఆకట్టుకోగలం" అని తెలిపారు. కాగా, కంగనా రనౌత్ కీలక పాత్రలో నటించిన 'భారత్ భాగ్య విధాత' చిత్రం ఈ నెల 12న విడుదల కానుంది.



ఓ తీవ్రవాద దాడి సమయంలో కామా ఆసుపత్రిలో వందల ప్రాణాలను కాపాడిన సామాన్యుల నిజ జీవిత స్ఫూర్తితో ఈ సినిమాను తెరకెక్కించారు.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449